శుక్రవారం 22 ఆగస్టు 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



క్రీడాకారులకు
దంత సంరక్షణ ముఖ్యం

6

## సమర్థ సేవకు
# అవేర్ 2.0



- వాతావరణం, నీటినిర్వహణ సూచికలకు ప్రత్యేక వ్యవస్థ
- వర్షాలు, తుపాన్లపై వారం ముందుగానే హెచ్చరికలు
- విపత్తు నిర్వహణకు కీలకం కానున్న ప్రత్యేక వ్యవస్థ
- ప్రాణ, ఆస్తి నష్టాల నివారణలో ముఖ్య భూమిక
- నదులు, జలాశయాల్లో నీటి నిల్వలపైనా నిరంతర పర్యవేక్షణ
- సేద్యం, మత్స్యరంగం సహా 42 విభాగాలక సేవల విస్తరణ
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో డాష్ బోర్డు తెచ్చిన ఆర్టీజీఎస్

3



# పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

- గ్రామ, వార్డు సచివాలయాలు బలోపేతం
- ఔట్‌సోర్సింగ్, డిప్యూటేషన్‌పై 2778 పోస్టులు
- అధికారిక భాషా కమిషన్ పేరు మార్పు
- మండలి వెంకట కృష్ణారావు పేరిట నామకరణం
- పర్యాటక ప్రాజెక్టులకు భూకేటాయింపులు
- సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపులు
- కేపిటల్ సిటీ మౌలిక సదుపాయాల కల్పనకు ఓకే
- రూ.904 కోట్లకు పరిపాలనా ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- 33 అజెండా అంశాలకు మంత్రిమండలి క్లియరెన్స్
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2

*ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశమైంది. సమావేశంలో 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైకింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్డీఏ పరిధిలో*



*వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.*

# లాజిస్టిక్స్ హబ్ ఆఫ్ ఇండియాగా ఏపీ

- ఏపీకి సమీకృత లాజిస్టిక్స్ ప్రణాళిక
- ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరిన ఎంఓయూ


3



# అర్హుల పింఛన్లు రద్దుకావు

- దివ్యాంగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- గత ప్రభుత్వంలో నకిలీ దివ్యాంగ సర్టిఫికెట్లతో దందా
- పింఛన్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

3



## ఏపీ రెవెన్యూ శాఖకు
# స్కోచ్ అవార్డులు

- వచ్చే నెల 20న ఢిల్లీలో ప్రదానం
- ఉత్తమ విధానాలకు నిదర్శనం
- మంత్రి అనగాని సత్యప్రసాద్



- వివరాలు 6 లో..

## పారదర్శకంగా
# డీఎస్సీ నియామకాలు

- నేడు అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల
- పుకార్లు రేపే వారిపై చట్టపరంగా చర్యలు
- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి

- వివరాలు 6 లో..

# జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*

దరఖాస్తులను **9440477221** మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

# కొత్త పులివెందుల కావాలి... రక్త పులివెందుల వద్దు

- జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజల ఆకాంక్ష వెల్లడి
- 5 ఏళ్ల జగన్ పాలన.. బాబు పాలన మధ్య తేడా చూసిన పులివెందుల ప్రజలు
- మారే కాలంతో మారక ఇంకా రాజారెడ్డి మైండ్ సెట్‌తో ఉన్న జగన్
- ఆత్మస్తుతి... పరనిందతో వైకాపా పడవ మునిగిపోకుండా ఉంటుందా?
- అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్థెల్లి మురళి కుతంత్రం- 29

4



# పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

- గ్రామ, వార్డు సచివాలయాలు బలోపేతం
- ఔట్‌సోర్సింగ్, డిప్యూటేషన్‌పై 2778 పోస్టులు
- అధికారిక భాష కమిషన్ పేరు మార్పు
- మండలి వెంకట కృష్ణారావు పేరిట నామకరణం
- పర్యాటక ప్రాజెక్టులకు భూకేటాయింపులు
- సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపులు
- కేపిటల్ సిటీ మౌలిక సదుపాయాల కల్పనకు ఓకే
- రూ.904 కోట్లకు పరిపాలనా ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- 33 అజెండా అంశాలకు మంత్రిమండలి క్లియరెన్స్
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారధి



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశమైంది. సమావేశంలో 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైకింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు ఆమోదం తెలిపింది. అజెండాలోని 33 అంశాలపై చర్చించి మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్ధసారథి మీడియాకు వెల్లడించారు.

ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థ పదార్థాల పునర్వినియోగ విధానం (4.0) 2025-30 ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పెరుగుతున్న పారిశ్రామిక వ్యర్థాల సవాళ్లు, అభివృద్ధి చెందుతున్న స్థిరత్వ అవసరాలు, సర్క్యులర్ ఎకానమీ నమూనాల నుంచి వెలువడుతున్న ఆర్థిక అవకాశాలను మంత్రివర్గం సమగ్రంగా సమీక్షించింది. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా దేశంలోనే మొదటిసారి ఈ పాలసీని మంత్రిమండలి ఆమోదించింది. చెత్తను రీసైకిల్ చేసి దీని ద్వారా ఆదాయం పొందడమనేది ప్రభుత్వ లక్ష్యం. ఇక, పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలను కేబినెట్ ఆమోదించింది. టూరిజంవల్ల ఉపాధి అవకాశంతోపాటు ఆదాయం చేకూరుతుందని, టూరిజం ప్రాజెక్టులు డెవలప్‌మెంట్ చేయాలనుకుంటే ఇన్సెంటివ్‌లు ల్యాండ్ అలాట్‌మెంట్‌కు కేబినెట్ అంగీకరించిందని మంత్రి పార్ధసారథి వెల్లడించారు. పెద్ద ప్రాజెక్టులు అయితే రెండేళ్లలో పూర్తిచేయాలని, జాప్యాన్ని నివారించాలని పేర్కొన్నారు. భూమి కేటాయించిన మూడు నెలల్లోనే ప్రాజెక్టును ప్రారంభించాలనే నిబంధనలు మార్గదర్శకాలలో చోటు చేసుకున్నాయని, అసాధారణ డిలే ఉంటే అవసరమైతే ప్రభుత్వం వాటిని రద్దు చేయొచ్చని మంత్రి వివరించారు. అలాగే, అధికార భాషా కమిషన్ పేరును "మండలి వెంకట కృష్ణరావు అధికార భాషా కమిషన్"గా మార్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. మండలి వెంకట కృష్ణరావు కమిషన్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. దాని లక్ష్యాలను రూపొందించడంలో, విధాన దిశను అందించడంలో కీలక పాత్ర పోషించారు. అధికారిక భాషా కమిషన్ స్థాపనలో ఆయన పాత్ర, తెలుగు భాషకు ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఇటీవల తుమ్మలపల్లి కలాక్షేత్రంలో జరిగిన మండలి వెంకట కృష్ణరావు శతజయంతి వేడుకల్లో అధికారిక భాషా కమిషన్‌ను "మండలి వెంకట కృష్ణరావు అధికారిక భాషా కమిషన్"గా మార్చనున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనకు వాస్తవ రూపం కల్పిస్తూ వెంకట కృష్ణారావు గౌరవార్థం కమిషన్‌కు ఆయన పేరు పెట్టినట్టు మంత్రి వివరించారు. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భూమార్పిడి జరిగినచోట వచ్చిన డెవలప్‌మెంట్ ఫీజును అక్కడే వినియోగించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రంలో ప్రధాన ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి అవసరమైన నిధుల సేకరణకు ఒక వ్యవస్థీకృత విధానం ఏర్పడి, పెద్ద రోడ్లు, ఫ్లైఓవర్లు, ప్రాంతీయ పార్కులు, ఇతర నగర సౌకర్యాల అభివృద్ధికి మార్గమేర్పడుతుందని మంత్రి పార్ధసారథి వివరించారు. గుంటూరులోని టీడీపీ కార్యాలయానికి ఎకరానికి రూ.1000 చొప్పున అద్దెకు ముందుగా 33 ఏళ్లకు ఇవ్వడానికి.. అవసరాన్ని బట్టి 99 సంవత్సరాలకు పొడిగించేందుకు వీలు కల్పిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎల్ వన్ బిడ్డర్‌లకు 43, 44 ప్యాకెజీలు అప్పగింతకు కేబినెట్ ఆమోదించింది. ఈ ఆమోదం వల్ల అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యేందుకు, మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టేందుకు వీలు కలుగుతుంది. అమరావతి క్యాపిటల్ సిటీ 29గ్రామాల్లో "అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన" కింద రూ.904 కోట్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులను కేబినెట్ ఆమోదించింది. ఈ నిర్ణయం అమరావతిలో ప్రపంచస్థాయి విద్యాసంస్థల ఏర్పాటుకై చేస్తున్న స్థల సేకరణ, అభ్యున్నతి, మౌలిక వసతుల కల్పనకు, విద్యావ్యాప్తికి ఉపకరిస్తుంది. విట్, ఎస్‌ఆర్‌ఎంలకు 100 ఎకరాలు చొప్పున రెండు యూనివర్సిటీల ఎక్స్‌టెన్షన్ కోసం భూములు ఇవ్వాలని నిర్ణయించారు. వీరికి ఎకరా రూ.2 కోట్లు చొప్పున ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. గ్రామ వార్డు సచివాలయాల శాఖలో నామకరణాల మార్పు, వారి డిజిగ్నేషన్ మార్పునకు కేబినెట్‌లో ఆమోదం లభించింది. గత జగన్ ప్రభుత్వం 10, 11 కూర్పుతో ఏర్పాటు చేసింది. అయితే స్ట్రక్చర్ లోపభూయిష్టంగా ఉండటంతో ఆశించిన ఫలితం దక్కలేదు. దీంతో కూటమి ప్రభుత్వం త్రీ స్టైర్ స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే, 2,778 మందికి డిప్యూటేషన్ లేదా అపాయింట్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఐఎంఎఫ్‌ఎల్, బీర్, వైన్, ఆర్టీడీ, విదేశీ మద్య బ్రాండ్లకు అంచనా విలువలకు టెండర్ కమిటీ ద్వారా ప్రాథమిక ధరల నిర్ణయానికి ఆమోదం కోరే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రాథమిక ధరల ఆమోదాలలో గణనీయమైన అసమానతలు గుర్తించారు. దీనివల్ల ఆదాయ నష్టపోవడమే కాకుండా, ధరల సమగ్రత క్షీణించే అవకాశముంది. ధరల వ్యత్యాసాలు ఆదాయ సేకరణకు ఆటంకం కలిగించాయి. అక్రమాలకు అవకాశం కల్పించడమే కాకుండా.. సరఫరా గొలుసు సామర్థ్యాన్ని దెబ్బతీశాయి. గత వైసీపీ ప్రభుత్వం క్వాలిటీ లేని లిక్కర్‌ను ఇచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్వాలిటీ లిక్కర్ నిర్ణయానికి ఆమోదం లభించింది. మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్లకు టెండర్ కమిటీ సిఫార్సులను మంత్రిమండలి ఆమోదించింది. మ్యాన్యువల్ స్కావేంజర్స్ నియామకాన్ని నిషేధించి వారికి పునరావాసం కల్పించేందుకు కేబినెట్ నిర్ణయించింది.

ఏపీ యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం లభించింది. చిత్తూరులోని 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అదనంగా 56 పోస్టులతో అప్‌గ్రేడ్‌కు మంత్రిమండలి ఓకె చెప్పింది. ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్లేయర్ సాకేత్ సాయి మైనేనికి డిప్యూటీ కలెక్టర్ పోస్టు ఇచ్చేందుకు డ్రాఫ్ట్ బిల్లుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదించింది. తోట వెంకటాచలం (కాకినాడ) లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప మైలవరంలో 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు, అదానీ సోలార్ ఎనర్జీకి 200.05 ఎకరాలు కేటాయింపు, నాలా పన్ను 4 శాతంలో 70 శాతం స్థానిక సంస్థలకు, 30 శాతం అథారిటీలకు ఇవ్వాలని మంత్రిమండలి ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ సముద్ర విధానాన్ని (2024-29) సవరించడానికి మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపినట్టు మంత్రి పార్ధసారథి వెల్లడించారు.

ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆధారంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఇన్‌స్టాలేషన్‌కు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. క్వాంటం కంప్యూటర్ ఏర్పాటువల్ల ఏపీ దేశంలోనే తొలిసారిగా ఫిజికల్ క్వాంటం కంప్యూటర్ కలిగిన రాష్ట్రంగా నిలుస్తుంది. ఔషధ ఆవిష్కరణ, వ్యవసాయం, పదార్థ శాస్త్రం, కృత్రిమ మేధస్సు మరియు సైబర్ సెక్యూరిటీవంటి రంగాలలో విప్లవాత్మక సామర్థ్యాలను అందిస్తుంది. విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా సంస్థలు గ్లోబల్ భాగస్వాములతో కలసి అత్యాధునిక పరిశోధనలు చేయగలుగుతాయి. అలాగే కొత్త స్టార్టప్‌లు, పరిశ్రమలు మరియు ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు లభిస్తాయని మంత్రి కొలుసు పార్ధసారథి వివరించారు.

# సమర్థ సేవకు అవేర్ 2.0

- వాతావరణం, నీటినిర్వహణ సూచికలకు ప్రత్యేక వ్యవస్థ
- వర్షాలు, తుపాన్లపై వారం ముందుగానే హెచ్చరికలు
- విపత్తు నిర్వహణకు కీలకం కానున్న ప్రత్యేక వ్యవస్థ
- ప్రాణ, ఆస్తి నష్టాల నివారణలో ముఖ్య భూమిక
- నదులు, జలాశయాల్లో నీటి నిల్వలపైనా నిరంతర పర్యవేక్షణ
- సేద్యం, మత్స్యరంగం సహా 42 విభాగాలక సేవల విస్తరణ
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో డాష్ బోర్డు తెచ్చిన ఆర్టీజీఎస్



అమరావతి (చైతన్య రథం): వాతావరణ ముందస్తు అంచనాలు, విపత్తు నిర్వహణ, నదులు, జలాశయాల్లో నీటి నిల్వలపై పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తోంది. అవేర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ అంశాల్లో ముందస్తు సమాచారాన్ని ప్రజలకు అందిస్తోన్న ప్రభుత్వం మరిన్ని రంగాలనూ ఈ వ్యవస్థకిందకు తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. వాతావరణంతోపాటు రాష్ట్రంలోని నదులు, జలాశయాల్లో నీటి నిల్వలు, సాయిల్ మాయిశ్చర్, గాలి నాణ్యత, కాలుష్యం, భూగర్భ జలాలు.. ఇలా వేర్వేరు అంశాలను పర్యవేక్షించేలా, ప్రజలకు వేగంగా సమాచారాన్ని అందించేలా అవేర్ 2.0ను రూపొందించింది. భారీ వర్షాలు, పిడుగులు, తుపాన్లు, తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలులాంటి వాతావరణ అంశాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి అప్రమత్తం చేయటం ద్వారా ప్రజల ప్రాణాలను, ఆస్తిని కాపాడేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈమేరకు ఏపీ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ ఎర్లీ వార్నింగ్ రీసెర్చ్ సెంటర్–అవేర్ 2.0 వ్యవస్థను ఆర్టీజీఎస్ ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వర్షాలు, వరదలు, పిడుగులు, గాలివానలు, జలాశయాల నీటిస్థాయిలు, నదుల ప్రవాహాలపై ముందస్తు అంచనాలు ఇచ్చి విపత్తు నిర్వహణలో కీలక సమాచారాన్ని ముందుగానే అందుబాటులోకి తేనుంది. వాతావరణంలో వచ్చే మార్పులను ఏడురోజుల ముందుగానే అవేర్–2.0 వ్యవస్థ పసిగట్టి హెచ్చరికలు జారీ చేయనుంది. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై ప్రజల ప్రాణాల్ని, ఆస్తుల్ని, మూగజీవాలను కాపాడేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. ఆవేర్ 2.0తో ప్రకృతి విపత్తులవల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను చాలా వరకు తగ్గించే అవకాశం కలుగుతుందని ఆర్టీజీఎస్ చెబుతోంది. కొత్త వ్యవస్థతో పూర్తిగా మరణాలను నివారించేందుకు ఆస్కారం ఏర్పడిందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

### రైతులకు, మత్స్యకారులకు మేలు జరిగేలా..

అవేర్ 2.0 ద్వారా వారం ముందుగానే వర్షపాతం, గాలివేగం, మెరుపులు, పిడుగుపాటుపై ఖచ్చితమైన అంచనాలు లభిస్తున్నాయని ఆర్టీజీఎస్ వెల్లడించింది. ఈ సమాచారం ఆధారంగా రైతులు పంటల నిర్వహణ, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. తుపాన్లకు సంబంధించి ముందస్తు సమాచారం లేకపోవటంతో మత్స్యకారులు సముద్రంలో చిక్కుకుంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయని, ఈ కారణంగా వారి విలువైన ప్రాణాలు కోల్పోవటం లేదా పొరుగుదేశాల సరిహద్దుల్లోకి వెళ్తున్న ఘటనలు నమోదు అవుతున్నట్టు ఆర్టీజీఎస్ తెలిపింది. ప్రస్తుతం అవేర్ –2.0 వ్యవస్థతో సముద్రంలో జరిగే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రంలోని 109 జలాశయాలు, కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులపై రియల్ టైమ్ మానిటరింగ్‌ను కూడా చేస్తున్నట్టు ఆర్టీజీఎస్ పేర్కొంది. రిజర్వాయర్లలో నీటి నిల్వలు, ప్రవాహాలపైనా అవేర్‌తో తక్షణం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

### ముందస్తు చర్యలతో ప్రజలకు రక్షణ

ప్రకాశం బ్యారేజ్, పోలవరం, శ్రీశైలంవంటి కీలక ప్రాజెక్టులు, నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద ప్రవాహాల అంచనాలను ముందస్తుగానే తెలుసుకుని ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవేర్ ఆస్కారం కల్పించనుంది. ఈ వ్యవస్థ ద్వారా వ్యవసాయం, మత్స్యకారులు, రవాణా, విద్యుత్, జలవనరులువంటి 42 విభాగాలకు సేవలు అందనున్నాయి. అలాగే వ్యవసాయానికి సంబంధించి భూగర్భజలాల లభ్యతతోపాటు మండల, జిల్లాల వారీగా పంటలకు వచ్చే తెగుళ్లులాంటి అంశాల్లోనూ హెచ్చరికలు జారీ చేసేందుకు అవేర్ వ్యవస్థ ఉపయోగపడనుంది. మరోవైపు సముద్రంలో చేపల వేటకువెళ్లే మత్స్యకారులకు కూడా ఏ ప్రాంతాల్లో చేపలు ఎక్కువగా లభ్యమవుతాయన్న అంశాన్నీ ఉపగ్రహ ఛాయాచిత్రాల ఆధారంగా అవేర్ అంది స్తుందని ఆర్టీజీఎస్ స్పష్టం చేసింది. ఈ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వం ఓ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసింది. aware.ap.gov.in వెబ్‌సైట్‌లో వాతావరణ సూచనలు, జలాశయాల స్థితి, నదుల ప్రవాహాలపై లైవ్ డేటా చూసేందుకు ఆస్కారం ఏర్పడనుందని ఆర్టీజీఎస్ స్పష్టం చేసింది.

# లాజిస్టిక్స్ హబ్ ఆఫ్ ఇండియాగా ఏపీ



- ఏపీకి సమీకృత లాజిస్టిక్స్ ప్రణాళిక
- ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరిన ఎంఓయూ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ను సముద్ర వాణిజ్యంలో తూర్పుతీర గేట్ వేగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వాస్తవరూపం దాలుస్తున్నాయి. అంతర్జాతీయ షిప్పింగ్ లాజిస్టిక్స్, పోర్టుల నిర్వహణలో అగ్రశ్రేణి కంపెనీ ఏపీ మోలర్ మేర్స్క్ అనుబంధ సంస్థ ఏపిఎం టెర్మినల్స్ రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధికి ఏపీ మారిటైమ్ బోర్డుతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.9 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలను ఏపీఎం టెర్మినల్స్ కల్పించనుంది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏపీ మారిటైమ్ బోర్డు–ఏపీఎం టెర్మినల్స్ సంస్థలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ పోర్టుల్లో ఆధునిక టెర్మినల్స్, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిర్వహణను చేపట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా 10వేల మందికి ఉద్యోగాలు దక్కే అవకాశముంది. మరోవైపు దేశీయంగా ఉన్న మార్కెట్‌లో సరకు రవాణాకూ ఏపీఎం టెర్మినల్స్ సంస్థ సేవలు ఉపకరించాలని సీఎం స్పష్టం చేశారు. పోర్టులకు అనుబంధంగా ఆర్థిక ఎకో సిస్టంను రూపొందించాలని సీఎం సూచించారు. పోర్టులు, లాజిస్టిక్స్‌తో ఏపీని ఫ్యూచర్ ఎకానమీగా తయారు చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

### లాజిస్టిక్స్ హబ్ అఫ్ ఇండియాగా ఏపీ

ఏపీని దేశంలో లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైలు, రోడ్డు, అంతర్గత జలమార్గాలు, వాయుమార్గాల ద్వారా రవాణాకయ్యే కార్గోకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో సహకారం అందించాలని ఏపీఎం టెర్మినల్స్ సంస్థను సీఎం చంద్రబాబు కోరారు. తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కర్నాటక, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు ఏపీలోని పోర్టులపైనే ఆధారపడుతున్నాయని.. ఈ రాష్ట్రాలనుంచి వచ్చే సరకు అతి తక్కువ వ్యయంతో రవాణా అయ్యేలా ప్రణాళిక ఉండాలని సీఎం సూచించారు. ఏపీలో 1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా హార్బర్ నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ చేపట్టామని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సహా ఇతర ఉన్నతాధికారులు, ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# అర్హుల పింఛన్లు రద్దుకావు

- దివ్యాంగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- గత ప్రభుత్వంలో నకిలీ దివ్యాంగ సర్టిఫికేట్లతో దందా
- పింఛన్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): పెద్దఎత్తున దివ్యాంగుల పింఛన్లు తొలిగిస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సచివాలయంలో అధికారులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్న వారిపై ఇటీవల జరిపిన పున:పరిశీలన వివరాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్టు, అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి... ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొందుతున్నట్టు పరిశీలనలో తేలిందని తెలిపారు. అనర్హులైన పెన్షన్లు ధృవీకరించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి నిర్ధారించినట్టు వెల్లడించారు. అయితే నకిలీ పింఛన్లను మాత్రమే తొలిగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పింఛనుదారుకూ పింఛను రద్దు కాకూడదని సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారు. అర్హులైన పింఛన్లు యధావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పింఛను, హెల్త్ పింఛను పొందేవారికీ ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పంపించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం

### ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు హాజరు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. సాయంత్రం 6 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్‌నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రికి వివరించి ఆర్థిక సాయం కోరనున్నారు. సాస్కితోపాటు పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని ఓ ప్రయివేటు హోటల్‌లో ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరవుతారు. అదే రోజు రాత్రి సీఎం చంద్రబాబు ఢిల్లీనుంచి అమరావతికి బయలుదేరుతారు.

# కొత్త పులివెందుల కావాలి...
# రక్త పులివెందుల వద్దు

- జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజల ఆకాంక్ష వెల్లడి
- 5 ఏళ్ల జగన్ పాలన.. బాబు పాలన మధ్యతేడా చూసిన పులివెందుల ప్రజలు
- మారే కాలంతో మారక ఇంకా రాజారెడ్డి మైండ్ సెట్‌తో ఉన్న జగన్
- ఆత్మస్తుతి... పరనిందతో వైకాపా పడవ మునిగిపోకుండా ఉంటుందా?

## అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి కుతంత్రం- 29

17.08.2025 ఆదివారం సాక్షి ఎడిట్ పేజీలో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలపై ఆత్మస్తుతి పరనిందతో మరో భారీ వ్యాసం రాశారు. రెండు జెడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణలో అధర్మం నాలుగు పాదాలపై నడిచిందని, ప్రజాస్వామ్యం విపత్రకు గురైందని జగన్ పాలనా దారుణాల్ని కూటమి ప్రభుత్వానికి అంటగట్టే కుట్ర చేశారు.

### ప్రజాస్వామ్యానికి పాతరేసింది జగన్ జమానాలోనే:

జగన్ పాలనలో పంచాయతీ ఎన్నికల్లో జరిగిన నేరాలు... ఘోరాలు ఇలా ఉన్నాయి.

| | |
|---|---|
| ఎన్నికల్లో పెట్టిన అక్రమ కేసులు | 322 |
| ఆస్తుల విధ్వంసం | 118 |
| హత్యా ప్రయత్నాలు | 48 |
| హత్యలు | 3 |
| కిడ్నాపులు | 51 |
| బలవంతపు నామినేషన్ల ఉపసంహరణ | 1045 |

### బలవంతపు ఏకగ్రీవాలు

| నియోజకవర్గం | మొత్తం పంచాయితీలు | ఏకగ్రీవాలు |
|---|---|---|
| పుంగనూరు | 85 | 85 |
| పులివెందుల | 108 | 90 |
| మాచర్ల | 77 | 74 |

### కుప్పం, తిరుపతి, నెల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో నేరాలు, ఘోరాల తీరు

| మున్సిపాలిటీ | మొత్తం కౌన్సిలర్లు/ కార్పొరేటర్లు | వైసీపీ కొట్టేసినవి |
|---|---|---|
| కుప్పం | 25 | 19 |
| తిరుపతి | 50 | 49 |
| నెల్లూరు | 54 | 54 |

- కుప్పం 14వ వార్డులో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న దళిత యువకుడు డాక్టర్ వెంకటేష్‌ను బుల్లెట్ మోటార్ సైకిల్‌తో ఢీకొట్టి గాయపరచారు. నామినేషన్ పత్రాలు లాక్కొని చించివేశారు. మరో సెట్‌తో రెండోసారి నామినేషన్ వేస్తే ప్రతాలన్నీ సక్రమంగా ఉన్నాయని అధికారులు చెప్పారు. కానీ అభ్యర్థుల జాబితాలో వెంకటేష్ పేరు మాయం చేశారు.
- కుప్పంలోని మరో వార్డులో ప్రకాష్ ఆయన భార్య తిరుమంగల్ నామినేషన్ వేస్తే వారి సంతకాలు ఫోర్జరీ చేసి ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. ఇలా అనేక వార్డుల్లో చేశారు.
- తమిళనాడు నుంచి బస్సుల్లో దొంగ ఓటర్లను తీసుకొచ్చారు. ప్రశ్నించిన టీడీపీ నేతలపై దాడులు చేశారు. వారిపై అక్రమ కేసులు పెట్టారు. కుప్పం ఎన్నికల్లో పెద్దిరెడ్డి ప్రజాస్వామ్యానికి పాతరేశారు.
- తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి లాగిన్ ఐడీని వైసీపీ నేతలు దుర్వినియోగం చేసి దొంగ ఓట్ల ఐడీలు వేలాదిగా డౌన్‌లోడ్ చేశారు. ఇది రుజువైనందున కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఐఏఎస్ అధికారి సస్పెండ్ అయ్యాడు. తహసీల్దార్‌తోపాటు అనేకమంది అధికారులు సస్పెండ్ అయ్యారు.
- తిరుపతిలో ఓటు వేసేందుకు పుంగనూరు, పీలేరు తదితర ప్రాంతాల నుండి అనేక బస్సుల్లో దొంగ ఓటర్లను వేలాదిగా తరలిస్తూ పట్టుబడ్డారు.
- ఇలా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో ఘోరాలు నేరాలు చేసి జగన్ ముఠా ప్రజాస్వామ్యానికి పాతర వేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు.
- పులివెందులలో ఎవరి నామినేషన్లు బలవంతంగా లాక్కోలేదు. అందుకే 11మంది పోటీ చేశారు. 30 ఏళ్లు ఎన్నికలు జరపని స్థానంలో ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి.
- వివేకానందరెడ్డికి న్యాయం జరగాలని బ్యాలెట్ బాక్సుల్లో ఓటర్లు స్లిప్పులు వేశారు. అలాగే 30ఏళ్ల తరువాత ఓటు వేశామని సంతోషం వ్యక్తం చేశారు.
- ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా జరిగిన ఎన్నికల్లో పులివెందుల, ఒంటిమిట్ట రెండు స్థానాలలో వైసీపీ అభ్యర్థులు ఓడారు. దీనిపై సరైన గుణపాఠాలు తీసుకోకుండా ఆత్మస్తుతి పరనిందకు పాల్పడుతూ వైకాపా పడవను స్వయంగా ముంచుకుంటున్నారు.

### పులివెందులలో ఓటమికి నిజమైన కారణాలు ఇవి:

1. రక్తపు పులివెందుల వద్దు, కొత్త పులివెందుల కావాలనే ప్రగాఢ కాంక్షను ఈ ఎన్నికల ఫలితం వెల్లడి చేస్తోంది.
2. భయపడే బతుకు వద్దు, స్వేచ్ఛ కావాలనే సంకేతాన్ని ఈ ఎన్నికల ఫలితాలు ఇచ్చాయి.
3. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, పింఛన్లు, అన్న క్యాంటీన్లు డీఎస్సీ, రోడ్ల నిర్మాణాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, పారిశ్రామిక ప్రగతి తిరిగి ప్రారంభం ఓటర్లపై ప్రభావం చూపాయి.
4. ఐదేళ్ల జగన్ పాలనలో పులివెందులకుగాని, రాయలసీమకుగాని ప్రత్యేకంగా ఒరిగింది ఏమీ లేదు. చంద్రబాబు పాలనలో రాయలసీమకు అన్ని విధాలా మేలు జరిగిందని ప్రజలు గుర్తించారు.
5. చంద్రబాబు ప్రవేశపెట్టిన డ్రిప్‌వల్ల రాయలసీమలో ఉద్యానవన పంటలు బాగా పెరిగాయి. పులివెందుల ఉద్యానవన పంటలు విశేషంగా పెరిగాయి.
6. గండికోట నుండి చంద్రబాబు సాగునీరు అందించారు.
7. ఐటీ విప్లవంతో పులివెందుల యువత సైతం బాగా లబ్ధి పొందారు. అలాగే గల్ఫ్ ఉద్యోగ అవకాశాల్ని కడప జిల్లా బాగా అందిపుచ్చుకుంది.
8. ఉన్నత విద్య, వ్యాపార రంగాల్లో ప్రగతి జరిగింది.
9. 50 ఏళ్ల క్రితం అతి పేదరికం, నిరుద్యోగం వల్ల రాజారెడ్డి నేర రాజకీయాలకు కిరాయి మనుషులు పుష్కలంగా దొరికేవారు. ఇప్పుడు పులివెందుల ఉద్యానవన హబ్ అయింది. తలసరి ఆదాయంలో పులివెందులలోని లింగాల మండలం రాష్ట్రంలో మొదటి స్థానంలోకి వచ్చింది.
10. ప్రజా జీవితంలో వచ్చినపై మార్పుల కారణంగా రక్తపాత రాజకీయాలపై వ్యతిరేకత వచ్చింది. భయం స్థానంలో స్వేచ్ఛా కాంక్ష ప్రజల్లో పెరిగింది. ఈ మార్పుకు అనుగుణంగా జగన్ మారకుండా తన తాత దారినే అనుసరించాడు.
11. వివేకా హంతకులకు రక్షణ ఇవ్వడాన్ని పులివెందుల ప్రజలు, వైఎస్ కుటుంబీకులు జీర్ణించుకోలేకపోయారు.
12. స్వేచ్ఛగా ఓటువేసే స్థితి బీటెక్ రవి, శ్రీనివాసులరెడ్డి నాయకత్వాన కూటమి నేతలు కల్పించారు. ప్రభుత్వ యంత్రాంగం ఓటర్లకు రక్షణ కల్పించింది.
13. బెదిరింపులు, ప్రలోభాలు, అబద్ధాలకు కాలం చెల్లింది. కనుక జగన్ తన తాత మైండ్‌సెట్ మార్చుకుని ప్రజాస్వామ్య పంథాలోకి మారకపోతే వైసీపీ పడవ మునగడం ఖాయం.
14. రప్పా రప్పా నరుకుడు ధోరణి... ఆత్మస్తుతి పరనిందలోనే మునిగి తేలుతామంటే ఇక వైసీపీ కోలుకునే స్థితే ఉండదు గాక ఉండదు.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# 1న జిల్లా వాటర్ బులిటెన్లను విడుదల చేయాలి

- మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు పునరుద్ధరించాలి
- న్యాయాధికారుల పోస్టులకు ప్యానల్ సిద్ధం చేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష

అమరావతి(చైతన్యరథం): అన్ని జిల్లాల్లో సెప్టెంబరు 1న జిల్లా వాటర్ బులిటెన్లను విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ ట్యాం కులు, స్వర్ణాంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ డ్యాష్ బోర్డ్, స్వామిత్వ, స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర తదితర అంశాలపై గురువారం సచివాల యం నుంచి కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ సీజన్‌లో మెరుగైన వర్షాలు కురిశాయని, రానున్న రెండు మాసాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షాలు పడతాయని అంచనా ఉందన్నా రు. అన్ని జిల్లాల్లోనూ భూగర్భ జలాలను పెంపొందించేలా అవస రమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సెప్టెంబర్ 1న జిల్లా వాట ర్ బులిటెన్లను విడుదల చేయాలని ఆదేశించారు. గత వారం వాటర్ బులిటెన్లకు సంబంధించి జాతీయ వాటర్ మిషన్ విడుదల చేసిన టాప్ 10 రాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో నిలవడంతో పాటు టాప్ 10 జిల్లాల్లో ఏపీ నుంచి ఆరు జిల్లాలు పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్, అన్నమయ్య, శ్రీకాకుళం, విజయనగరం తది తర జిల్లాలు ఉండడం అభినందనీయమని ఆయా జిల్లాల కలెక్టర్ల ను ప్రత్యేకంగా అభినందించారు.

### అక్టోబరు 2న స్వచ్ఛాంధ్ర అవార్డులు

ఈనెల 23న శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మెరుగైన సేవలు అందిస్తు న్న వారికి తగిన గుర్తింపును ఇచ్చే లక్ష్యంతో వచ్చే అక్టోబరు 2న గాంధీ జయంతి నాడు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఉత్తమంగా నిలిచిన సంస్థలు, ఎన్జీవోలకు స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 50, జిల్లా స్థాయిలో 55 అవార్డులను వివిధ కేటగిరీల్లో ఎంపిక చేసి ఈ అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ, స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ పాఠశాల, స్వచ్ఛ అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి సహా ఉత్తమ ఎన్జీఓలు, గ్రీన్ అంబాసిడర్లు తదితర కేటగిరీల్లో ఉత్తమంగా




సేవలందించిన వారిని ఎంపిక చేసి జిల్లా, రాష్ట్రస్థాయిల్లో అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమక్షం లో అవార్డులు ఇచ్చే కార్యక్రమం జరిగేలా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతకుముందు స్వర్ణాంధ్ర మానిట రింగ్ డ్యాష్ బోర్డు గురించి మాట్లాడుతూ ఈనెల 25లోగా ఆ డ్యా ష్ బోర్డులో డేటాను నమోదు చేయాలని ఆదేశించారు. 28 సెక్రటేరియట్ విభాగాలు, 60 శాఖాధిపతుల విభాగాలకు సంబం ధించి 513 కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్ల లక్ష్య సాధనకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్వామిత్వ కార్యక్రమం కింద గ్రామాల్లో వ్యవసాయ భూముల రీసర్వే, గ్రామ కంఠాల గుర్తింపు ప్రక్రియను 2026 డిసెంబరు నాటికి పూర్తి చేయాల్సి ఉందని ఆదేశించారు.

### న్యాయాధికారుల పోస్టుల భర్తీకి ప్యానల్ సిద్ధం చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కోర్టుల్లో 204 జీపీలు, ఏజీపీలు, పీపీలు ఏపీపీలు తదితర న్యాయాధికారుల పోస్టుల ఖాళీ ల భర్తీకి జిల్లా న్యాయమూర్తులను సంప్రదించి 15 రోజుల్లోగా ప్రతి పోస్టుకు ఐదుగురు న్యాయవాదులతో కూడిన ప్యానల్ జాబి తాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 38,385 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా పునరుద్ధరించా ల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆయా చెరువు గట్లు, ఫీడర్, సప్లయి ఛానళ్ల పటిష్టీకరణ, డీసిల్టింగ్ తదితర పనుల నిర్వహణకు ఇప్పటికే జీవో జారీ చేశామని చెప్పా రు. అదేవిధంగా స్వామిత్వ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, పీఆర్ అండ్ ఆర్డీ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ సూచించారు. ఈ సమావే శంలో పీఆర్ అండ్ ఆర్డీ కమిషనర్ కృష్ణతేజ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్‌జైన్, ప్రణాళికా శాఖ జేడీ అనంత శంకర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొ న్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ఇలా అయితే ఎలా..?

- వివాదాస్పద ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్
- దస్త్రాల క్లియరెన్స్‌లో వేగం పెరగాలి..
- మంత్రులతో భేటీలో చంద్రబాబు ఆదేశం




అమరావతి (చైతన్య రథం): ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. కొందరు ఎమ్మెల్యేల వ్యవహారం తలనొప్పిగా మారిందంటూ సీరియస్ అయ్యారు. గాడితప్పుతున్న ఎమ్మెల్యేల విషయంలో ఇన్‌ఛార్జి మంత్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. దస్త్రాల క్లియరెన్స్‌కు మంత్రులు వేగం పెంచాలని సీఎం దిశానిర్దేశం చేశారు. దస్త్రాల క్లియరెన్స్‌లో ఒక్కోటి సగటున 3 రోజులు తీసుకుంటున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. తాను ఇప్పటి వరకు 3,366 దస్త్రాలను క్లియర్ చేశానని పేర్కొన్నారు. పౌరసరఫరాల మంత్రికి సగటున ఒక్కో దస్త్రానికి 33 రోజులు పట్టిందని అనగా.. లెక్కసరిగా లేదని మంత్రి మనోహర్ చెప్పారు. ఒకసారి పరిశీలిద్దామని సీఎం వ్యాఖ్యానించారు.

### అంతకుముందు..

మంత్రివర్గ భేటీకి ముందు ఎమ్మెల్యేల వివాదాస్పద ఘటనలపై మంత్రులతో ఐటీ మంత్రి లోకేశ్ ప్రస్తావించారు. దగ్గుబాటి ప్రసాద్, కూన రవి, బుడ్డా రాజశేఖర్, నజీర్ అహ్మద్ అంశాలు ప్రస్తావించినట్టు సమాచారం. శ్రీకాంత్‌కు పెరోల్ సిఫార్సు చేసిన కోటంరెడ్డి, సునీల్ అంశాలనూ ప్రస్తావించినట్టు తెలుస్తోంది. అనంతపురం శ్రీశైలం ఎమ్మెల్యేలు సహా ఏడుగురి తీరు సరికాదని లోకేశ్ పేర్కొన్నారు. సీఎం కూడా ఆగ్రహంతో ఉన్నారని మంత్రులతో వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చేలావుంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పెరోల్ విషయాల్లో ఎమ్మెల్యేలు సిఫార్సు చేసే ఆచితూచి వ్యవహరించాలని అనితకు సూచించారు. దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఫిర్యాదులను లోకేశ్ దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. అర్హులు నష్టపోకుండా పింఛన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుందామని లోకేశ్ తెలిపారు.

# తిరిగివ్వడంలోనే తిరుగులేని సంతృప్తి

- పీ-4 స్పందనతో అమితమైన ఆనందం
- ఎక్స్ పోస్టులో పేర్కొన్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): "పరోపకారం పరమో ధర్మః" అనేది మన భారతీయ ధర్మమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎదుటివారికి, సమాజానికి సేవ చేయడం మన సంస్కృతిలో భాగమని, అందుకే మనది పుణ్యభూమి అయ్యిందన్నారు. గురువారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. మనం బాగుండాలి.. మనతో పాటు నలుగురు బాగుండాలని నాడు "జన్మభూమి" కార్యక్రమం చేపట్టి సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నేడు "జీరో పావర్టీ పీ-4" కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి వస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిస్తోందని వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల వేంకటేశ్వరస్వామికి 121 కిలోల బంగారం విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, భూరి విరాళాలు తితిదే చేపట్టే విద్య, వైద్యంవంటి సేవలకు ఎంతో ఉపకరిస్తుందని, ఎన్నో సత్కార్యాలకు దోహదపడుతుందన్నారు. డబ్బు సంపాదన కంటే, దాన్ని తిరిగి సమాజంపై ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తిని, నిజమైన సంతోషాన్నిస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. సమాజంలో సంపద సృష్టించిన ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తిరిగి సమాజం కోసం వెచ్చించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# గోదావరి ఉగ్రరూపం

## భద్రాచలం వద్ద 50 అడుగులు దాటిన నీటిమట్టం



భద్రాచలం (చైతన్య రథం): ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు బుధవారం రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రి 10 గంటల సమయంలో గోదావరి నీటి మట్టం 48 అడుగులు కాగా.. గురువారం ఉదయానికి 50.8 అడుగుల మేర ప్రవహిస్తోంది. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి పలు మండలాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద కళ్యాణ కట్ట ప్రాంతం వరకు వరద నీరు చేరింది. స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు, విద్యుత్ స్తంభాలు నీట మునిగాయి. గోదావరి నీరు పట్టణంలోకి రాకుండా అధికారులు గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిజ్లను మూసివేశారు. దీంతో పట్టణం నుంచి మురుగునీరు బయటకు వెళ్లకపోవడంతో అధికారులు మోటార్లు ఏర్పాటు చేసి.. నీటిని తోడుతున్నారు. ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద నీటివల్ల ఇంకా నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

మరోవైపు ధవళేశ్వరం వద్ద 9.88 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదవ్వగా.. అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 11.9 అడుగుల నీటిమట్టం నమోదైంది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ సూచించారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### పోలవరం వద్ద మరింత ఉధృతి

ఎగువనుంచి వరదతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. చాలా లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ప్రస్తుతం ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 12.2 అడుగుల నీటిమట్టం ఉంది. సముద్రంలోకి 10.44 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి నదీపాయలు గౌతమి, వశిష్ట, వైనతేయ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో ప్రయాణం సాగిస్తున్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి ప్రవాహం భారీగా ఉంది. స్పిల్‌వే ఎగువన 32.85 మీటర్లు, దిగువన 24.23 మీటర్ల నీటి మట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 10,39,627 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# కెసిరెడ్డి మరిన్ని ఆస్తుల జప్తు

- సీబీఐకి అనుమతినిచ్చిన ప్రభుత్వం
- ఏపీ మద్యం కుంభకోణం కేసు



అమరావతి (చైతన్య రథం): వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులిచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది.

వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలుచోట్ల తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారంనుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్‌పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది. వివిధ ప్రాంతాల్లో కూడబెట్టిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.13 కోట్లు కాగా.. మార్కెట్ విలువ ప్రకారం రూ.వంద కోట్ల పైనే ఉంటుందని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఆస్తుల సీజ్‌కు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆస్తులు అటాచ్మెంట్ చేయాలని కోరుతూ విజయవాడలోని స్పెషల్ ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ముందు సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. కోర్టు తగిన విచారణ జరిపిన అనంతరం ఆస్తుల అటాచ్ మెంట్‌కు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయి.

## చంద్రబాబుకు మండలి కృతజ్ఞతలు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు పేరును రాష్ట్ర అధికార భాషా సంఘానికి పెట్టిన నేపథ్యంలో సీఎంను ఆయన కలిశారు.

ఇటీవల విజయవాడలో నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శత జయంతి సభలో చంద్రబాబు మాట్లాడుతూ... అధికార భాషా సంఘానికి ఆయన పేరు పెడతామని ప్రకటించారు. ఈమేరకు ఇవాళ జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రివర్గ సభ్యులకు బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఏపీ రెవెన్యూ శాఖకు స్కోచ్ అవార్డులు

- వచ్చే నెల 20న ఢిల్లీలో ప్రదానం
- ఉత్తమ విధానాలకు నిదర్శనం
- మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి(చైతన్యరథం): ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డులను కైవసంచేసుకుంది. ఓఆర్‌సీఎంఎస్ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), రీ సర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20న ఢిల్లీలో జరిగే ప్రతిష్ఠాత్మక స్కోచ్ సమ్మిట్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహం లేదన్నారు.

**కేసుల పెండెన్సీని తగ్గించిన ఓఆర్‌సీఎంఎస్**

గత 14 నెలలుగా రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఓఆర్‌సీఎంఎస్(ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సులభమైన యాక్సెస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయపాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్‌కు విశ్లేషణాత్మక డేటా లభ్యమవుతుందన్నారు.

**పకడ్బందీగా రీ సర్వే 2.0**

ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2.80 లక్షల అర్జీలు



వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. రీ సర్వే 2.0లో ఎటువంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికాయుతంగా రీ సర్వేను చేస్తు న్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుంచి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు.

ఒక్కో బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏను ఇచ్చామని, ఆ బ్లాక్‌లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీసులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థికి ల్యాప్‌టాప్

- అజీజ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం
- న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్

అమరావతి(చైతన్యరథం): అంగవైకల్యం 90 శాతం ఉన్న దివ్యాంగ 10వ తరగతి విద్యార్థి సుహైల్ ఉన్నత విద్యను కొనసాగించేందుకు ల్యాప్‌టాప్ సహాయం చేయాలని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను కోరారు. తన పరిస్థితిని చూసి చలించిన అబ్దుల్ అజీజ్ సదరు విద్యార్థికి వక్ఫ్‌బోర్డ్ ద్వారా ల్యాప్ టాప్ అందించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మైనారిటీశాఖ మంత్రి ఫరూక్‌ను ఆహ్వానించి ఆయన చేతులమీదుగా విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.



దివ్యాంగులు, బలహీన వర్గాల విద్యార్థులు వెనుకబడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. చైర్మన్ అబ్దుల్ అజీజ్ నాయకత్వంలో వక్ఫ్ బోర్డ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్య అనేది జీవితాలను మార్చే శక్తి.. విద్య ద్వారానే జీవితాల్లో వెలుగులు నిండుతాయని పేర్కొన్నారు. ఆ దిశగా వక్ఫ్ బోర్డ్ వివిధ కార్యక్రమాలను చేపట్టబోతుందని తెలిపారు. ల్యాప్‌టాప్ అందుకున్న దివ్యాంగ విద్యార్థి సుహైల్ మాట్లాడుతూ ఉన్నత విద్యను కొనసాగించేందుకు నాకు ఈ ల్యాప్‌టాప్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. నా కలలను నిజం చేసుకోవడానికి ఇది నాకు బలమైన అండగా నిలుస్తుందని, ఇందుకు సహకరించిన మంత్రి ఫరూక్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారులకు దంత సంరక్షణ ముఖ్యం

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**




విజయవాడ(చైతన్యరథం): ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈరోజు ఇండియన్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో "క్రీడా దంత సురక్ష- ఛాంపియన్స్ విన్నింగ్ స్మైల్స్ కార్యక్రమంలో రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీవల్లిరెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ ప్రత్యేక వర్క్‌షాప్‌లో క్రీడాకారులకు క్రీడల్లో నోటి ఆరోగ్య ప్రాముఖ్యత, విరిగిన పళ్ల అత్యవసర నిర్వహణ, క్రీడలకు ప్రత్యేకంగా ఉండే మౌత్‌గార్డ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. అదనంగా క్రీడాకారులకు ఓరల్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించగా రాబోయే నెల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ సర్టిఫికేషన్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కూడా కీలకం. ఈ కార్యక్రమం ద్వారా మన యువ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు, ఎండీ గిరీష్, కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా డీఎస్సీ నియామకాలు

- నేడు అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల
- పుకార్లు రేపే వారిపై చట్టపరంగా చర్యలు
- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి

అమరావతి(చైతన్యరథం): అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా నియమించడమే ప్రభుత్వం దృఢ సంకల్పమని మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి తెలిపారు. మెగా డీఎస్సీ-2025 పరీక్షలు పూర్తిగా నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం, సాంకేతిక భద్రతతో, పారదర్శకంగా, పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. తర్వాత టెట్ మార్కులు సరిచేసుకోవడానికి అభ్యర్థులకు తగిన సమయం ఇచ్చినట్లు చెప్పారు. అభ్యర్థుల స్కోర్ కార్డులు విడుదల చేసిన తర్వాత కూడా ప్రతిభ కనబరిచిన ఏ అభ్యర్థి నష్టపోకూడదనే ఆలోచనతో టెట్ మార్కుల వివరాలు సవరించుకోవడానికి ఆఖరి అవకాశం కూడా ఇచ్చినట్లు తెలిపారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా కూడా పూర్తి అయిన నేపథ్యంలో ఈ నెల 22న మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. మెరిట్ లిస్ట్ జాబితా డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు జిల్లా విద్యాధికారి వెబ్‌సైట్‌లో కూడా ఉంచడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు ఈ వెబ్‌సైట్ల నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్'లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందించబడుతుందని చెప్పారు. సదరు అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. వెరిఫికేషన్‌కు హాజరుకావడానికి ముందే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి. వెరిఫికేషన్ సమయంలో సమర్పించవలసిన సర్టిఫికెట్ల వివరాలతో కూడిన చెక్‌లిస్ట్ డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అభ్యర్థి హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా, తగిన విద్యార్హతలు లేనట్లుగా రుజువైనా మెరిట్ లిస్టులో తరువాత ఉన్న అభ్యర్థికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని దళారులు చెప్పే మాటలు, కొంతమంది సోషల్ మీడియా వేదికగా, అసత్య వదంతులు వ్యాప్తి చేస్తూ అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తూ, అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు కేవలం డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న ప్రకటనలు, నోటిఫికేషన్లు, ఫలితాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని తెలియజేశారు. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్లు, మెరిట్ లిస్ట్, ఎంపిక జాబితాలు, నియామక ఉత్తర్వులు మెగా డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్, జిల్లా విద్యాధికారి వెబ్‌సైట్, క్యాండిడేట్ లాగిన్‌లో, ప్రభుత్వం ద్వారా విడుదల చేయబడే పత్రికా ప్రకటనల్లో మాత్రమే తెలియజేయబడతాయని తెలిపారు.

చైతన్యరథం

# సినిమాల్లో ఎన్టీఆర్.. నాటకరంగంలో గుమ్మడి

- గోపాలకృష్ణ సేవలు అభినందనీయం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- గొప్ప మానవతామూర్తి: టీడీ జనార్దన్
- తల్లికి వందనంపై పాట విడుదల




మంగళగిరి(చైతన్యరథం): తల్లికి వందనం పథకంపై ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రచించిన పాటను గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీ జనార్దన్ విడుదల చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రమంతటా పేద, మధ్య తరగతి ప్రజలు చంద్రబాబ నేతృత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వంపై సంతోషంగా ఉన్నారు. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు నేడు అమలు అవ్వడంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లికి ఆర్థిక భారం ఉండకూడదని, తన బిడ్డలను చదివించుకొనడంలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో తల్లికి వందనం పథకాన్ని చంద్రబాబు అమలు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.15వేలు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తుంది. చలన చిత్రాల్లో కృష్ణుడిగా ఎన్టీఆర్ ఎలానో..నాట్యమండలిలో కృష్ణుడిగా గుమ్మడి గోపాలకృష్ణ పేరొందారు. దేశ విదేశాల్లో ఆయన రంగ స్థల నటుడు. నాటక అకాడమీకి చైర్మన్‌గా, నటుడుగానే కాకుండా గాయకుడు, రచయితగా ఉంటూ ప్రభుత్వానికి సేవ చేస్తున్నారు. ఆయన రచించిన ప్రతి పాట ప్రజలను ఉత్తేజరుస్తున్నాయి. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవలను తన రచనలతో పాట రూపంలో ప్రజల్లోకి తీసుకెళుతున్న గోపాలకృష్ణ సేవ అభినందనీయం. నేడు తల్లికి వందనం పథకంపై ఆయన రచించిన పాట చాలా అద్భుతంగా వచ్చిందని పేర్కొన్నారు. ఈ పాటను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళాలని యువనేత నారా లోకేష్ గారు ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

### గొప్ప మానవతామూర్తి గుమ్మడి గోపాలకృష్ణ

టీడీ జనార్దన్ మాట్లాడుతూ దశాబ్దాల నుంచి తెలుగుదేశం పార్టీకి గుమ్మడి గోపాలకృష్ణ ఎనలేని సేవ చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో సాంస్కృతిక విభాగాన్ని పెంపొందిస్తూ నిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న వ్యక్తి గుమ్మడి గోపాలకృష్ణ. మొదట్లో ఆయన పద్యాలు మాత్రమే రాసేవాడు. కాలం మారుతుంది..



పద్యాలతో పాటు పాటలు కూడా రాయి అని ఓ సందర్భంలో చంద్రబాబు.. గోపాల కృష్ణకు చెప్పారు. జానపదాలు కూడా ప్రజలు వింటారు ఒకసారి ఆలోచించండని నేనూ అన్నాను. అలానే ఆయన పద్యాలు రాస్తూ నే ఓ వైపు జానపదాలు, మరోవైపు పాటలు రాస్తూ స్వయంగా ఆయనే పాడడం గొప్ప విషయం. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు ఒక పాట రాసి ప్రజలను ఆలోచింపజేశారు. ఈ రోజు తల్లికి వందనంపై రాసిన ఈ పాట కూడా మొత్తం సూపర్‌సిక్స్ పథకాలన్నింటినీ ప్రజలకు తెలియజేసేందుకు ఉపయోగపడుతుంది. అమెరికాలో తెలుగు ప్రజలకు నటనలు నేర్పుతూ ఉండేవారు. కరోనా సమయంలో అక్కడి వారికి ఆన్‌లైన్‌లో నేర్పించేవారు. అక్కడ వచ్చిన డబ్బును ఇక్కడ నాటకాలు లేక ఇబ్బందులు పడుతున్న కళాకారులకు ఆర్థిక సాయం చేసిన గొప్ప మానవతామూర్తి గుమ్మడి గోపాలకృష్ణ. నేడు ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని పాట రూపంలో ప్రచారం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. అందుకే ఆయన సేవలను గౌరవించి ఏపీ నాటక అకామడీ చైర్మన్ బాధ్యతలను చంద్రబాబు అప్పగించా రు. గత పాలకులు వారిపై పాటలు పాడాలి, ఎంత డబ్బు కావాలంటే అంత ఇస్తామని ఆఫర్ చేసినా.. నా గొంతు ఎప్పుడో చంద్రబాబుకు అప్పగించే శానని సున్నితంగా తిరస్కరించిన వ్యక్తి గుమ్మడి గోపాలకృష్ణ అని కొనియాడారు.

### గత ప్రభుత్వం ఆఫర్స్‌ను రిజెక్ట్ చేశాను: గుమ్మడి

గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ నేను పద్యాలు రాసుకుంటుంటే మారుతున్న కాలానికి అనుగుణంగా జానపదాలు కూడా రాయి అని ప్రోత్సహించిన మార్గదర్శి టీడీ జనార్దన్. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు, ప్రభుత్వం వచ్చాక బుడమేరు పొంగిన ప్పుడు ఇలా అనేక సందర్భాల్లో మనుషుల్లో దేవుడు ఉంటాడని నిరూపించిన చంద్రబాబుపై నేను ప్రత్యేకంగా పాట రాశాను. అందుకుగాను వాషింగ్టన్‌లో నాకు ప్రెసిడెన్షియల్ మెడల్ ఇచ్చారు. గత ప్రభుత్వంలో నాకు అనేక ఆఫర్లు వచ్చాయి. పద్మశ్రీకి అయితే నీ పేరే రికమండ్ చేయనని గత పాలకులు అన్నారు.



చంద్రబాబు పేరుకంటే నాకు పద్మశ్రీ ఎక్కువ కాదని తిరస్కరించాను. చంద్రబా బు చేసిన సేవలను ఇంతకుముందు నాటకాల్లో వాడేవాడిని. దాదా పు 15 నంది అవార్డులతో పాటు అనేక దేశాల్లో పురస్కారాలు అం దుకున్నాను. నా గొంతును చంద్రబాబుకు తప్పించి మరెవ్వరికీ వాడను అని గత ప్రభుత్వంలో కూడా చెప్పాను. ఓ సందర్భంలో "మోస్ట్ కమిటెడ్ పర్సన్" అని డిప్యూటీ సీఎంకు నన్ను స్వయంగా సీఎం చంద్రబాబు పరిచయం చేయడం నాకు పద్మశ్రీ కంటే ఎక్కు వ. పీ4 పథకం ఆదర్శంగా తీసుకుని నాకు వస్తున్న గౌరవ వేతనం లో నుంచి నా ఊరులోని రోడ్లను బాగు చేయిస్తున్నాను. ఎప్పటికీ చంద్రబాబు బాటలో నడుస్తున్నానని స్పష్టం చేశారు.

# ఎంపీ గురుమూర్తి అనుచరులు వేధిస్తున్నారు



- తప్పుడు కేసులు పెట్టి బెదిరింపులు
- ప్రజావినతుల్లో బాధితుడి ఆవేదన

మంగళగిరి(చైతన్యరథం): తిరుపతి వైసీపీ ఎంపీ గురుమూర్తి అనుచరులు వేధిస్తున్నారని అదే జిల్లా నాగలాపురం మండలం చిన్నపట్టు గ్రామానికి చెందిన పి.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల్లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. గురుమూర్తి ప్రోత్సాహంతో కొందరు వైసీపీ నాయకులు తనపై హత్యాయత్నం కేసు, చెక్ బౌన్స్ కేసు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. తనపై పెట్టిన ఈ తప్పుడు కేసులను రద్దు చేయాలని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గిడ్డం గుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్లు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ అర్జీలు స్వీకరించారు.

### వైసీపీ జెడ్పీటీసీ బెదిరిస్తున్నారు

2024లో గ్రామంలో వేసిన సీసీ రోడ్ల స్థలం తనదేనంటూ..ఎన్నికలు వచ్చినప్పుడు తనకే ఓటు వేయాలని వైసీపీకి చెందిన జెడ్పీటీసీ రమణ ప్రసాద్‌రెడ్డి బెదిరిస్తున్నాడని చిత్తూరుజిల్లా ఎస్.ఆర్.పురం మండలం మంగుంట గ్రామానికి చెందిన సి.చంద్రబాబురెడ్డి,టి.రమేష్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. లేదంటే రోడ్డును మూసివేస్తానని ప్రజల ను బెదిరిస్తున్నాడని ఆరోపించారు.సర్వే చేయించి ఆ భూమిని ప్రభుత్వ రోడ్డుకు కేటాయించాలని కోరారు. అలాగే సర్వే నంబర్ 117, 116లోని గుడి భూమిని ప్రైవేట్ భూమిగా చిత్రీకరించి 1బీ చేసుకుని తన కుటుంబసభ్యుల పేర్లపై ఆ భూము లను అమ్మడానికి ప్రయత్నిస్తున్నాడని, ఆ స్థలాన్ని నిషేధిత స్థలంగా మార్చాలని అభ్యర్థించారు.

### గ్రామకంఠం భూమి ఆక్రమించారు

తమ గ్రామంలో సర్వే నెంబర్ 460లో ఉన్న గ్రామ కంఠం భూమిని వెంకటయ్య అనే వ్యక్తి ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి నాటుకోళ్ల ఫారం ఏర్పాటు చేశాడని ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామానికి చెందిన సలిజామల విజయలక్ష్మి ఫిర్యాదు చేసింది. ఆ అక్రమ కట్టడాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరింది.

### గోవుల తరలింపుపై ఫిర్యాదు చేస్తే దాడి చేశారు

పెనుగొల్లు గ్రామంలో రక్షణ ఛారిటబుల్ ట్రస్ట్ సంస్థ పేరుతో గోవులను అక్రమంగా తరలిస్తున్నారని మీడియాకు సమాచారం ఇచ్చినందుకు గుర్ల దేముడు, సమ్మంగి నానాజీ, గణేష్ ముగ్గురు తన ఇంటిపై దాడి చేసి హత్యాయత్నం చేశారని అనకాపల్లి జిల్లా వై.ఎస్.రాయవరం గ్రామానికి చెందిన ఎస్.వి.ఎ.ఎస్.ఎస్.ఎన్. రాజు ఫిర్యాదు చేశారు. సెల్‌ఫోన్, సీపీయూలను దొంగిలించారని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కర్రివానిపాలెంలో రూ.50 లక్షల సీసీ రోడ్డుకు మంజూరు అయిన నిధులతో వైసీపీ నాయకుడు బొలిశెట్టి గోవిందరావు తన ప్రైవేట్ లేఅవుట్‌లో సీసీ రోడ్లు వేసుకుని దుర్వినియోగం చేశాడని, పూర్తి విచారణ జరిపి ఆ నిధులను వడ్డీతో సహా ప్రభుత్వానికి తిరిగి చెల్లించేలా చూడాలని అభ్యర్థించారు.



# పులివెందులలో వైసీపీకి సమాధి కట్టారు

- ఓటమి షాక్‌తోనే నేడు తప్పుడు ప్రచారం
- చట్టసభలకు వచ్చే ధైర్యం లేక బురద జల్లుతున్నారు
- ఫేక్ ఫొటోలు, పాత ఘటనలతో సాక్షి దుష్ప్రచారం
- ఎవరు తప్పు చేసినా చంద్రబాబు ఉపేక్షించరు
- ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్

మంగళగిరి(చైతన్యరథం): ఓటమి తట్టుకోలేక కూటమి ప్రభు త్వంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని, ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా నిజా నిజాలు చెప్పకుండా ఫేక్ ప్రచారంతో ప్రజలను మభ్య పెట్టాలని వైసీపీ నేతలు, సాక్షి మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచా రాలు, వైసీపీ నేతల విమర్శలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంరోజులుగా వైసీపీ సోషల్ మీడి యా, సాక్షి మీడియా, జగన్‌రెడ్డి దగ్గర నుంచి వైసీపీ నాయకు లంతా ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారు. పులి వెందులలో జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓటమి షాక్‌ను ప్రజల్లో పక్కదారి పట్టించేందుకు టీడీపీ నేతలపై, ప్రజాప్రతినిధులపై, ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాక్షసులు రామాయణం రాసినట్టుగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. అవినీతి, అరాచ కాలు, విధ్వంసాలకు కేర్ ఆఫ్ అడ్రస్ వైసీపీ, జగన్‌రెడ్డి. ముఖ్య మంత్రి చంద్రబాబు తన పరిపాలనలో చిన్న తప్పులను కూడా సహించరు. క్రమశిక్షణకు మారుపేరుగా, ఒక విజనరీ నాయకుడి గా ఆయనను గుర్తించారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల ఊబిలోకి నెట్టడమే గాక ఆంధ్రప్రదేశ్‌ను భయానక పరిస్థితికి గురిచేశారని గుర్తు చేశారు.

### రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేక ఫేక్ ప్రచారం

ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మరోవైపు యువనేత నారా లోకేష్ గారు ప్రపంచంలోని అనేక సంస్థలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారు. కేంద్ర సంస్థలను కూడా రాష్ట్రానికి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని వైసీపీ పూనుకుంది. రాష్ట్రంలో శాసనసభ్యులకు సంబంధించిన ఏదైనా చిన్న సమస్య వచ్చినా, దానిని పదే పదే సోషల్ మీడియాలో "తెలు గుదేశం పార్టీ దౌర్జన్యాలు, దుర్మార్గాలు" అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. గతంలో చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఎన్నికల కమిషనర్ రమేష్‌కుమార్, మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు, ఏపీపీఎస్సీ చైర్మన్ ఉదయభాస్కర్ వంటి అధికారులపై వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా జులుం చేసింది, ఏ విధంగా బ్లాక్‌మెయిల్ చేసి పరిపాలన సాగించింది ప్రజలందరికీ తెలిసిందే. అదే పార్టీ ఈరోజు తెలుగుదేశం పరిపాలనపై దుష్ప్రచారం చేయడం ఆశ్చర్యకరమని ధ్వజమెత్తారు.



### వైసీపీ దుశ్చర్యలకు ఉదాహరణలు

చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కి మంత్రి పదవి ఇచ్చారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకు పాల్పడి శవాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుకు చట్టసభలో సీఎం పక్కన స్థానం కల్పించారు. టీడీపీ కార్పొరేటర్ గాంధీ కన్ను పొడిచిన వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన నందిగం సురేష్‌ను ఎంపీగా చేశారు. పేర్ని నాని, సీదిరి అప్పల రాజు మంత్రులుగా పోలీసులపై దూషణలు చేశారు. ఇవన్నీ వైసీపీ పరిపాలనలో లా అండ్ ఆర్డర్ కుప్పకూలిందనడానికి నిదర్శనం. ఇప్పుడు మాత్రం "మేము దొంగలు కాబట్టి మీరు కూడా దొంగ లు..మేము అవినీతి పరులు కాబట్టి మీరు కూడా అవినీతి పరులు..మేము విధ్వంసాలు చేశాం కాబట్టి మీరు కూడా చేస్తు న్నారు" అని ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

### 2024 ఎన్నికల్లో వైసీపీ చెంప చెల్లుమనిపించిన ప్రజలు

ఎక్కడా ఏ సమస్య లేకపోయినా వర్షాలైనా, వరదలైనా, చిన్న ఘర్షణలైనా బూతద్దంలో చూపించి ప్రభుత్వంపై చెడ్డపేరు తేవ డమే వైసీపీకి మిగిలిపోయిన రాజకీయ వ్యూహం. ప్రతిపక్షంగా అసెంబ్లీలో ప్రశ్నలు అడగడానికి ధైర్యం లేకపోయినా జగన్‌రెడ్డి మాత్రం సోషల్ మీడియా, సాక్షి మీడియా ద్వారా చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌పై బురద జల్లడం చేస్తున్నారు.

సాక్షి పత్రికలో వచ్చే ఫొటోలు, సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు అన్నీ కల్పితం. ఎక్కడో ఇతర రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలను, పాత ఫొటోలను వక్రీకరించి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఇదే పద్ధతిలో 2014-2019 వరకు వివేకా హత్య, కోడికత్తి కేసు, పింక్ డైమండ్, డీఎస్పీ ప్రమోషన్లు వంటి అబద్ధపు కథలతో ప్రచా రం చేసి 2019లో లబ్ధి పొందారు. కానీ 2024లో ప్రజలు నిజం గుర్తించారు. అందుకే వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చా యని వ్యాఖ్యానించారు.

### ఎవరు తప్పు చేసినా చర్యలు తప్పవు

2024లో ప్రజలు చెంప చెల్లుమనిపించినా.. పెట్టుబడులపైనా, ప్రభుత్వ పథకాలపైనా, వరదలపైనా, అమరావతి మునకపైనా. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఎక్కడ చిన్న తప్పు జరిగినా చంద్రబాబు గారు దానిని ఉపేక్షించడం లేదు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదు.. ఇక్కడ హత్యలు చేస్తే ప్రమోషన్ లేదు, విధ్వం సాలు చేస్తే ఇల్లు లోపల సీటు లేదు. ఎవరైనా తప్పు చేస్తే తప్పుని సరిగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వం సుపరిపాలనతో, అభి వృద్ధి దిశగా ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు.

### తిరుమల పవిత్రను భ్రష్టు పట్టించిన భూమన

పవిత్రమైన తిరుమలపైనా వైసీపీ దుష్ప్రచారం ఆగడం లేదు. గత ప్రభుత్వంలో టీటీడీలో బోర్డు నియామకాలు, టెండర్లు, కొనుగోళ్ల లో జరిగిన అవినీతిని ప్రజలు మరచిపోలేదు. కానీ ఈ రోజు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడుతూ అభివృద్ధి చేస్తోంది. తప్పుడు ఆరోపణలపై దావా వేయడానికి వెనుకాడబోమని టీటీడీ చైర్మన్ కూడా స్పష్టం చేశారని చెప్పారు.

### పులివెందుల ప్రజలు మీకు సమాధి కట్టారు

కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమప్రాధాన్యంగా ముందుకువెళుతుంది. ఉచిత బస్సులు, పెన్షన్ల పెంపు, స్త్రీశక్తి పథకాలు, పెట్టుబడుల వెల్లువ, ఐటీ-టూరిజం-ఇండస్ట్రీ రంగా ల్లో కొత్త అవకాశాలు, అమరావతి, విజయవాడ, తిరుపతిని టెక్నాలజీ హబ్‌లుగా మార్చే దిశగా ముందుకువెళుతోంది. వైసీపీ నాయకులు పులివెందులలో ఓటమి తర్వాత ఆందోళనలో పడ్డారు. రప్పా రప్పా తలలు తెగ నరుకుతాం అన్న వారినే పులివెందుల ప్రజలు ఓట్లతో గట్టిగా బుద్ధిచెప్పారు. 40 ఏళ్ల కోటను బద్దలు కొట్టి ప్రజలు జగన్ అహంకారానికి చెక్ పెట్టా రు. ఇది ప్రజల తీర్పు అని పేర్కొన్నారు.

# టీటీడీని భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి

- దోపిడీ దొంగల కేంద్రంగా మార్చారు
- ఆలయ ప్రతిష్టను దిగజార్చారు
- భూమన నీతి సూక్తులు సిగ్గుచేటు
- ఆయన చేసిన అవినీతి ప్రజలకు తెలుసు
- విశ్రాంతి షెడ్లను షాపుల కోసం అమ్మేశారు
- కాంట్రాక్టుల పేరుతో దోచుకుతిన్నారు
- దర్శనం టిక్కెట్లనూ అమ్ముకున్నారు
- చెవిరెడ్డి దోపిడీ బయటపడుతుంది
- తిరుమల పవిత్రను కాపాడింది టీడీపీనే
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ

మంగళగిరి(చైతన్యరథం): టీటీడీ గురించి మాట్లాడే నైతికత వైసీపీకి కానీ, కరుణాకర్‌రెడ్డికి కానీ లేదని యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు తిరుమల పవిత్ర తను కాపాడిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. అన్నప్రసాదం పవిత్రతను కాపాడడంలోనూ, సామాన్య భక్తులకు స్వామివారి దర్శ నం చేరువ చేయడంలోనూ ప్రత్యేక స్థానం టీడీపీకే లభించిందని గుర్తుచేశారు. టీడీపీ ఎల్లప్పుడూ నిస్వార్థంగా స్వామివారి సేవలో నిమగ్నమై ఉన్న వారినే టీటీడీ చైర్మన్‌లుగా నియమించిందని, ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ తెలిసిన వాస్తవమ ని పేర్కొన్నారు. వైఎస్సార్, జగన్‌రెడ్డి పాలనలో టీటీడీ నిర్వహణ ఎంత దుర్భర స్థితికి చేరుకుందో భక్తులు స్వయంగా అనుభవించా రని చెప్పారు. నాసిరకం సరుకులతో అన్నప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు అందించిన దారుణ స్థితిని ప్రజలు కళ్లారా చూశా రని, కోట్లాది మంది భక్తుల డబ్బును దుర్వినియోగం చేస్తూ వైసీపీ హయాంలో స్వామివారి ప్రతిష్టను దిగజార్చారని ఆరోపించారు. అన్నప్రసాదాల విషయంలో వైసీపీ ఏ విధంగా



దారుణానికి ఒడిగ ట్టిందో అందరూ చూశారు.. కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌గా ఉన్న సమ యంలో తిరుమల మాడ వీధుల్లో లడ్డు గుమగుమలు భక్తులు ఎరు గరని, ఆ సమయంలోనే మేము ఈ ప్రశ్నను ఎన్నికల ముందు లేవనెత్తామని గుర్తుచేశారు. కరుణాకర్‌రెడ్డి ఈ రోజు నీతులు వల్లిం చడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టే అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. టీటీడీలో కరుణాకర్‌రెడ్డి చేసిన అవినీతి చర్యల కు సమాధానం చెప్పరని అన్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి షెడ్లను వైసీపీ పాలనలో షాపుల కోసం అమ్మేశారని విమర్శించారు. ఎన్నికల గెలుపు కోసం కరుణాకర్‌రెడ్డి కుమారు డు స్వామివారి సొమ్ము రూ.1600 కోట్లను సివిల్ కాంట్రాక్టుల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. టీవీల కుంభకోణం, దర్శ నం టికెట్ల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, అభిషేకం టికెట్ల కుంభకోణం, తలనీలాల కుంభకోణం, స్వామివారి డాలర్ల కుంభ కోణం ఇలా అవినీతి చరిత్ర మొత్తం భూమనదేనని స్పష్టం చేశా రు. దర్శనం టిక్కెట్లు అమ్ముకుని కోట్ల రూపాయలు వసూలు చేశారని ధ్వజమెత్తారు. కరుణాకర్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి కలిసి టీటీడీని వ్యాపార కేంద్రంగా మార్చి స్వామివారి ప్రతిష్టను దిగజా ర్చారని దుయ్యబట్టారు. కరుణాకర్‌రెడ్డి రోజుకు 5,000 టిక్కెట్లు జారీ చేస్తే, బి.ఆర్.నాయుడు రోజుకు కేవలం 50 టిక్కెట్లు మాత్ర మే జారీ చేస్తున్నారని, ఇక్కడే ఇద్దరి మధ్య తేడా స్పష్టమవుతుందని తెలిపారు. బి.ఆర్.నాయుడు నిస్వార్థంగా స్వామివారికి సేవ చేస్తున్నప్పుడు, టీటీడీని అడ్డగోలుగా దోచుకున్న వారు ఆయనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, రాజకీయ లబ్ధి కోసం, కమీషన్లకు కక్కుర్తి పడి తిరుమ లలో సత్రాలను కూలగొట్టి హడావుడిగా నిర్మించి దోచుకుతిన్నది కరుణాకర్‌రెడ్డేనని తీవ్రంగా విమర్శించారు. కరుణాకర్‌రెడ్డికి టీడీపీని, టీటీడీ చైర్మన్‌ను విమర్శించే నైతికత లేదన్నారు. పింక్ డైమండ్ మాయమైందని వైసీపీ నీచ రాజకీయం చేసిందని మండిపడ్డారు. టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుందని, కానీ ఎంపీ ఎన్నికల్లో వైసీపీ నకిలీ ఓటర్ కార్డు లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని చెప్పారు. వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఎన్నో ఘోరాలు జరిగాయి.. 300కి పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయని తెలిపారు. వైసీపీ హయాంలో పవిత్రమైన తిరుమలలో ఎంతమందిని చంపారో జగన్‌రెడ్డి చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో లిక్కర్ స్కాంలో వైసీపీ నేతలు అరెస్టు కావడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి మైన్స్ దోపిడీ నిజమా కాదా అని ప్రశ్నించారు. త్వరలో చెవిరెడ్డి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ దోపిడీ కూడా బయటపడుతుందని చెప్పారు. ప్రధాన నగరాల్లో వైసీపీ టీడీఆర్ బాండ్స్ దోపిడీ గురిం చి ప్రజలకు తెలిసిందేనని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి బంధు వర్గంతో కలసి వైసీపీ నేతలు టీటీడీని దోపిడీదారుల, దొంగల కేంద్రంగా మార్చిన చరిత్ర ఉందని మండిపడ్డారు. వైసీపీ ఆడుతు న్న వీధి నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని హితవుపలికారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి శ్రీకారం...

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం ఇకపై స్మార్ట్‌గా జరగనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఇకపై రేషన్ బియ్యం ఇచ్చేందుకు స్మార్ట్ ఈ-పోస్ మిషన్లు అందించనున్నారు. మారుతున్న ట్రెండ్ టెక్నాలజీకి అనుగుణంగా మరింత వేగంగా సులభతరంగా ప్రజలకు రేషన్ తోపాటు నిత్యావసర సరుకులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. రేషన్ పంపిణీకి ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్న ప్రభుత్వం స్మార్ట్ ఈ-పోస్ మిషన్లు ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు రేషన్ బియ్యాన్ని అందించాలని అంటే అనాదిగా ఉపయోగిస్తున్న కీ ప్యాడ్ తో కూడిన మిషన్ల ద్వారా రేషన్ ఇస్తున్నారు. వాటి స్థానంలో లేటెస్ట్ టెక్నాలజీ, టచ్ స్క్రీన్, నెట్‌వర్క్ ఇష్యూ లేకుండా అందించేందుకు స్మార్ట్ మిషన్లు అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్ ఈ-పోస్ మిషన్లను ప్రస్తుతం కృష్ణా జిల్లాలో రేషన్ డీలర్లకు పైలట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఇప్పటికే పంపిణీ చేసింది. వీటి వినియోగంపై కృష్ణా జిల్లాలో వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా మిగతా జిల్లాల్లోనూ స్మార్ట్ మిషన్లను ప్రభుత్వం అమలు చేయనుంది. మారుమూల ప్రాంతాల్లో రేషన్ ఇవ్వాలంటే వస్తున్న ఇబ్బందులు ఏర్పడుతున్న సర్వర్ సమస్యలకు చెక్ పెట్టేలా, ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తుంది. పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే త్వరితగతిన అమలు చేయాలని ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుంది. మారుతున్న ట్రెండ్ టెక్నాలజీకి అనుగుణంగా మరింత వేగంగా సులభతరంగా రేషన్ అందించనుంది.

# మార్పునకు నాంది పలకాలి : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం (చైతన్యరథం): వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పాలన ద్వారా మార్పునకు నాంది పలకాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక ఏఎంసీ ప్రాంగణంలో సాయంత్రం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రం పాతపట్నం మండలానికి కాదని తొలిసారిగా మెళియాపుట్టి మండలానికి ఏఎంసీ అధ్యక్ష పదవినిచ్చి మార్పుకు శ్రీకారం చుట్టామన్నారు. పాలనారంగంలో ప్రజాదరణ సాధించి ప్రభుత్వానికి మంచిపేరును తీసుకురావాలని తెలిపారు. ఏఎంసీ చైర్‌పర్సన్‌గా చిన్నింటి గౌరమ్మ, వైస్‌చైర్మన్‌గా మద్దు రామారావు, సభ్యులుగా సీమ మీనాక్షీదేవి, బంటుపల్లి జయలక్ష్మి, జామాన రాము, పొట్నూరు లక్ష్మి, సవర రమేష్, గండుబారికి గణపతి, సందిగాం కృష్ణవేణి, సయ్యద్ జూర్, గోకవలస చంద్రశేఖరరావు, రాజాన రమణి, పడాల శ్రీను, బోను సరస్వతి, చింతల ప్రశాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

**ఎరువుల కొరత లేకుండా చూడండి**

నియోజకవర్గంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధికారులను ఆదేశించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఏడీ జగన్మోహనరావు, ఐదుమండలాల ఏవోలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.ఢిల్లీశ్వరరావు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఎరువుల కొరత సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూపించడానికి మేం సిద్ధం



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ నాయకులు వస్తే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూపించడానికి సిద్ధంగా ఉన్నామని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున చెప్పారు. విజయనగరంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న బొత్స సత్యనారాయణకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 85 శాతం హామీలు అమలు చేసిందని ప్రకటించారు. నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల ప్రసాద్, కంది మురళినాయుడు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే
# బడిదేవరకొండ క్వారీ నిర్వహణ చేయాలి : ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం (చైతన్యరథం): మరోసారి ప్రజల అభిప్రాయాన్ని పూర్తిస్థాయిలో తీసుకుని బడిదేవరకొండ కోరి నిర్వహణ చేపట్టాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బడిదేవరకొండ వల్ల తమకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చెరువు కలుషితం అయిందని, వెంటనే ఈ క్వారీ నిర్వహణ ఆపాలని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కొండను ఎమ్మెల్యే పరిశీలించారు. ముందుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడిదేవరకొండ పేరు ఈ పరిసర ప్రాంతాల ప్రజలకు ఒక పవిత్రమైనదని, ఈ ప్రాంత ప్రజలు దైవంగా భావిస్తున్నారని, ఈ కొండ వర్షాన్ని ఇచ్చే దైవంగా భావిస్తూ ప్రతి ఏడాది పూజలు చేస్తుంటారు. అయితే ఈ కొండను తవ్వడానికి అనుమతులు ఉన్నప్పటికీ సంబంధిత యాజమాన్యం నిబంధనలు పాటించడం లేదని, నిబంధనలు ఉల్లంఘించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇక్కడి ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. ఈ క్వారీ వల్ల ఓ రకమైన పౌడర్ లాంటి పదార్థం చెరువులో కలవడం వల్ల నీరంతా కలుషితమై పంటలకు గాని, చేపలు పెంపకం గాని పనికిరాకుండా పోయిందన్నారు. రాత్రి వేళల్లో విపరీతమైన శబ్దాలు రావడంతో కొండ పక్కన గల గ్రామాల ప్రజలు నిద్రకు నోచుకోలేకపోతున్నారన్నారు. ఈ విషయంపై తనకు ప్రజలు ఫిర్యాదు చేయడంతో తాను ఈ పర్యటనకు వచ్చానన్నారు. మళ్లీ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు రెవెన్యూతో పాటు సంబంధిత అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. గ్రామస్తులు ఏదైతే పూర్తిస్థాయి అభిప్రాయాన్ని తెలుపుతారో ఆ అభిప్రాయానికి సంబంధిత యాజమాన్యం, అధికారులు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన కూటమి ప్రభుత్వం ఉంటుందని, ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని, అటువంటి ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఈ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఇక్కడున్న ప్రజలకు, సమాజానికి ఏదైతే మంచి జరుగుతుందో దానికి కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రకృతికి హాని కలిగించే పని ఎవరు చేసినా చూస్తూ ఊరుకోనని, ఇటువంటి వాటిని అడ్డుకునేందుకు స్థానిక ఎమ్మెల్యేగా మీకు నేను అండగా ఉంటానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక... ప్రతీ రైతుని ఆదుకుంటాం

**●వంశధార నదీ ప్రవాహాలను పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): రైతే దేశానికి వెన్నుముకని, ప్రతీ రైతుని ఆదుకుంటామని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్, గార మండల నదీ ప్రవాహాలను గురువారం ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టారు. పరిశీలనను వీక్షించిన అనంతరం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ... గడిచిన రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటపొలాలు అతలాకుతలం అయ్యాయని, నష్టపోయిన ప్రతీ రైతుకు, నష్ట పరిహారం అందేవిధంగా చూస్తానని హామీనిచ్చారు. ప్రభావిత పరిసర ప్రాంతాలను సందర్శించానని, వంశధార, నాగావళి జలాల గట్టులు, ఆక్రమణకు గురైన పరిసరాలను పునరుద్ధరిస్తామని, వంశధార ప్రాజెక్ట్ ఛైర్పర్సన్, నీటిపారుదల శాఖాధికారులకు, రూరల్ తహసీల్దారునకు విషయాన్ని అందించామని, వారు కూడా వెంటనే స్పందించి డీఈ, ఈఈ, ఇక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. భారీ వర్షాలకు రైతులు కష్టపడుతున్న తీరు వర్ణించలేమని, రానున్న రోజులలో ఇటువంటి విగాధలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. రైతు లేనిదే ప్రపంచం లేదని, ఈ రోజు మనం కడుపునిండా తింటున్నామంటే అది రైతు కష్టమేనని బాగోద్వేగంతో తెలిపారు. ఈ సుడిగాలి పర్యటనలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్ర, రూరల్ అధికారులు, మండల, గ్రామస్థాయి నీటిపారుదల అధికారులు, రైతన్నలు, స్థానికులు, టీడీపీ నగర, మండల అధ్యక్ష బృందం తదితరులు పాల్గొన్నారు.

# సివిని పిఎసిఎస్ సభ్యుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలంలో గురువారం నాడు సివిని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో పిఎసిఎస్ అధికారులు చైర్మన్, డైరెక్టర్‌లతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ప్రభుత్వానికి వారధిగా వ్యవసాయ పరపతి సంఘం పనిచేయాలని కోరారు. అలాగే సీజనల్ వారిగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులుతో పాటు ప్రధానంగా పెట్టుబడి రుణాలు అందించి ఆదుకోవాలని సూచించారు. సివిని పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా పొట్నూరు కుమారి, డైరెక్టర్లుగా అధికారి వేణుగోపాలరావు, రౌతు కాశినాయుడు ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే చైర్‌పర్సన్, డైరెక్టర్స్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, నాయకులు సుధా, దేవకోటి వెంకటనాయుడు, పొట్నూరు వెంకటనాయుడు, నీరస శ్రీనివాసరావు, బిడ్డిక తమ్మయ్య, అధికారి సంతోషి, నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉనికి కోసమే వైసీపీ నేతలు ఫేక్ మీడియాలో ఫేక్ ప్రచారం

**●రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే కొంతమంది వైసీపీ నాయకులు మరియు పేటీఎం బ్యాచ్ పని కట్టుకొని రాష్ట్ర పరువును దిగజారుస్తున్నారు రాజధాని మునిగిపోయిందంటూ నీలి మీడియా మరియు కూలి మీడియాలో దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్ వ్యాఖ్యానించారు. ఎక్కడో పొలాల్లో చేరిన నీటిని ఫోటోలు తీసి అమరావతి మునిగిందని రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, భారీ వర్షాలు కురిసినప్పుడు పల్లపు ప్రాంతాల్లో నీళ్లు నిలబడటం సహజ విషయమన్నారు. అమరావతి ఐకానిక్ భవనాల కోసం తీసిన పునాది గుంతల్లో నీరు నిలబడితే దానికే అమరావతి మునిగిపోయిందని ముంపు ప్రాంతమని ఫేక్ మీడియాలో ఫేక్ ప్రచారం చేయటం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నించారు. ముంబాయి, హైదరాబాద్ మహానగరాల్లో కొద్దిపాటి వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైందని, అలాంటి రాజధానుల్లో ఎవరు ఏమి రాయటం లేదు కానీ ఇక్కడ రాజధాని అమరావతి అభివృద్ధి చెందడం వాళ్లకి ఇష్టం లేదు కాబట్టే అమరావతిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. అమరావతిపై పదే పదే విషం చిమ్ముడం వైసీపీ నేతలకు పరిపాటుగా మారిందని, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌పై వైసీపీ నీలిమీడియా ఆరోపణలు చేయడాన్ని మహమ్మద్ నూర్ ఖండించారు. అమరావతిపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం తప్పదన్నారు.

# వైసీపీ పాలనలో తిరుమల పవిత్రతపై, హిందూ భావజాలంపై అనేక దాడులు జరిగాయి

- చైర్మన్ బి.ఆర్ నాయుడు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అనేక సంస్కరణలను తీసుకొస్తాం
- ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ




కాకినాడ (చైతన్యరథం): జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో హిందూ భావజాలంపై, తిరుమల పవిత్రతపై చేసిన దాడులను తీవ్రంగా ఖండించారు. నెహ్రూ పేర్కొంటూ "వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో తిరుమల ప్రాంతంలో అనేక అవకతవకలు జరిగాయి అన్నారు. ఆలయ భూములు, ఆస్తుల విషయంలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించిందని టీటీడీ భూముల ఆక్రమణ, అమ్మకాలు జగన్ పాలనలోనే ఎక్కువగా జరిగాయని విమర్శించారు. భక్తుల విరాళాలను దుర్వినియోగం చేస్తూ, టీటీడీ నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం అనైతికమనిమండిపడ్డారు. అదే సమయంలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తొమ్మిది రాష్ట్రాల్లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు నెహ్రూ వెల్లడించారు. ఆయా రాష్ట్రాలు స్థలాలు కేటాయిస్తే, టీటీడీ నిధులతో ఆలయాల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు.

అలిపిరి ఘాటులో 25 ఎకరాల్లో భక్తుల కోసం వసతి గృహాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. టైమ్ స్లాట్ పద్ధతిలో ఉచిత బస్సుల సదుపాయం కల్పించి, గంటన్నరలోనే వైకుంఠం 3 కాంప్లెక్స్ ద్వారా స్వామివారి దర్శనం జరుగుతుందని వివరించారు.ప్రతిరోజూ 80 వేలకుపైగా భక్తులు, కల్యాణకట్టకు 30 వేలమంది పైగా వస్తున్నందున కొత్త మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధార్ ఆధారిత విధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మానిటరింగ్ ద్వారా వేగవంతమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.

**తప్పుడు ఆరోపణలపై ఖండన**

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై వస్తున్న ఆరోపణలు నిరాధారమని నెహ్రూ తేల్చిచెప్పారు. "ఆయనకు ఉన్న కోటా టికెట్లు ఒక్కరోజు కూడా వాడలేదు. అయినా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది తిరుమలపై బురదజల్లడమే" అని అన్నారు. జగన్ ప్రభుత్వంపై విమర్శలు జగన్‌రెడ్డి, భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "హిందూ మతంపై జగన్‌కు నమ్మకం లేదు. ఆయన పాలనలోనే దర్శనం టికెట్లను అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి" అని ధ్వజమెత్తారు. చివరగా నెహ్రూ పిలుపునిస్తూ హిందూ సంప్రదాయాలను కాపాడటం, తిరుమల పవిత్రతను నిలబెట్టడం మా ధర్మం. జగన్ ప్రభుత్వం చేస్తున్న హిందూ వ్యతిరేక చర్యలపై ప్రతి భక్తుడూ అప్రమత్తం కావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్.. పేదల సంజీవని

**●అనారోగ్యానికి ఏ ఒక్కరూ భయపడొద్దు... గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అరమండ అభిషేక్ అనే వ్యక్తికి రూ.3 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. వైద్యానికి సంబంధించి అప్పులు కావడంతో తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించారు. వారి ఆర్థిక పరిస్థితులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్ వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. అనంతరం అరమండ అభిషేక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును స్థానిక ఎమ్మెల్యే వారి కార్యాలయంలో లబ్దిదారులకు నసీర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.4.82 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలకులు గంజం రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షులు బట్ట రాజా, అల్లం బాజీ, కొలగాని సుబ్బారావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మ గౌరవ జీవనమే లక్ష్యం : మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): బీసీలు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర అనే పదానికి గిరి బలిజను కలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేయడంపై ఆ సామాజిక వర్గ ప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను వారంతా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దొమ్మర అనే కులం పేరుకు గిరి బలజ కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దొమ్మర(గిరి బలిజ)గా పేర్కొంటూ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వెనుకబడిన తరగతుల ఆత్మగౌరవానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బీసీల అభ్యున్నతికి గతంలో ఎన్నడూ లేనివిధంగా నిధులు మంజూరు చేస్తోందని, నూతన పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని శ్రీకారం చుడుతున్నామని, ఈ పథకంలో భాగంగా ఆధునిక పరికరాలు అందజేయబోతున్నామని వివరించారు. అంతకుముందు మంత్రి సవితను నవ్యాంధ్ర దొమ్మర కుల సంక్షేమ సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. తమ కులం పేరుతో దూషించడం వల్ల మానసికంగా ఎంతో క్షోభకు గురయ్యే వారమన్నారు. ఇదే విషయమై విషయమై గత ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే, దొమ్మరికి గిరి బలిజ పేరును కలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీ.గోపాల్ హర్షం వ్యక్తంచేశారు. కుల ధ్రువీకరణ పత్రాలను దొమ్మరి(గిరి బలిజ)గా జారీచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొనడంపై ఆయన ఆనందం వెలిబుచ్చారు. ప్రభుత్వ ఆదేశాలతో సమాజంలో తమ బిడ్డలు పడే ఆవేదనకు ఫుల్ స్టాప్ పడిందన్నారు. సీఎం చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటామంటూ, జీవో జారీలో సహకరించినందుకు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దొమ్మర కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి మురళీ, ఎం.శ్రీనివాసరావు, సభ్యులు ఎగ్గిరెడ్డి రాజారత్నం, ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు... ఆహ్వానించిన మంత్రి

**●పార్టీ జెండాలు కప్పిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



విజయవాడ (చైతన్యరథం): క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ వైఫల్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు హామీ ఇచ్చే పార్టీగా తెలుగుదేశం పార్టీనే విశ్వసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. ఇలాంటి చేరికలు రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని, టీడీపీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాయచోటి నియోజకవర్గ ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారి సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి త్యాగం, కృషి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై విశ్వాసంతో పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# గోదావరి ఉగ్రరూపం... పోటెత్తిన వరద... ముంపులో లంక గ్రామాలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి పోటెత్తుతున్న వరద లంక గ్రామాలను చుట్టుముట్టింది. స్థానికులు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికే కొందరు పునరావాస కేంద్రాలకు వెళ్లిపోగా మరి కొందరు వరదల్లో చిక్కుకున్న తమ సామగ్రిని కాపాడుకునేందుకు పాట్లు పడుతున్నారు.

**నీటమునిగిన లంకగ్రామాలు :** గోదావరి వరద ప్రమాదకరంగా మారింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గౌతమి, వశిష్ఠ, వైనతేయ నదీపాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గోదావరి వరద పోటుతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. పడవల్లోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. జి.పెదపూడిలంక, ఊడిమూడిలంక, అరిగెలవారిపేట, బూరుగు లంక గ్రామాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. అయినవిల్లి మండలంలోని ఎదురుబీడెం కాజ్‌వేపైకి నీరు చేరింది. వరద నీటిలోనే లంక వాసులు ప్రయాణాలు సాగిస్తున్నారు. సీతానగరం మండలం ములకల్లంక వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. తమ ప్రాంతానికి వంతెన మంజూరైందని పనులు ఆలస్యంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు.

# గణపతి మండపాలకు అనుమతి ఈజీ... స్పెషల్ వెబ్‌సైట్

వినాయక చవితి పండగ అంటే ఆబాలగోపాలం కోలాహలంగా జరుపుకోవడానికి రెడీ అవుతారు. ఇప్పటికే ఈ పండగ సందడి మొదలైంది. గల్లీ గల్లీ లో గణపతి మండపాలు వెలుస్తాయి. చవితికి వారం రోజులున్నా బొజ్జ గణపయ్య భక్తుల హడావిడి మొదలైంది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాలకు పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ మండపాల ఏర్పాటు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వినాయక చవితి మండపాల అనుమతులపై ఎటువంటి వివాదాలు లేకుండా.. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా.. ఉండేలా ఏపీ పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండపాలకు అనుమతులు ఇచ్చే సమయంలో పొరపాట్లు జరగకుండా చూసేందుకు ఓ వెబ్‌సైట్‌ను క్రియేట్ చేసింది. గణపతి నవరాత్రి ఉత్సవాల అనుమతుల కోసం అనే వెబ్‌సైట్‌ను పోలీసులు తయారు చేశారు. ఈ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో అప్లై చేసి అనుమతి తీసుకోవచ్చు. ఈ అనుమతుల కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. మండప నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత.. సంబంధిత పోలీస్ అధికారి ముందుగా మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలిస్తారు. అక్కడ నిబంధనల ప్రకారం ఉన్నట్లు గుర్తిస్తే.. వెంటనే క్యూ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు. ఈ విధానం వలన ఉత్సవాలను సురక్షితంగా నిర్వహించేలా చూడవచ్చు అని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన

**●రూ.1కోటి 66 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని 25వ డివిజన్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు వంటి పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. మొత్తం 4 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. వీటిలో కొత్త కాలనీ తిరుపతమ్మ తల్లి ఆలయం నుండి కొత్త కాలనీ 1వ లైన్ వరకు వెట్ మిక్స్ రోడ్డును రూ.20 లక్షలతో నిర్మించనుండగా, దుర్గా నగర్ 3వ లైన్ వద్ద సీసీ డ్రెయిన్, ఆర్‌సీసీ కల్వర్టులను నిర్మించి స్థూపం రోడ్డుకు అనుసంధానం చేయడానికి రూ.26 లక్షలు కేటాయించారు. అలాగే గెలాక్సీ బార్ రోడ్ (డివిజన్ 25)లో జీఎస్‌బీ, డబ్ల్యూఎం.ఎం రోడ్లను నిర్మించేందుకు రూ.60 లక్షలు వెచ్చించనుండగా, కావేరి నగర్ 1వ మరియు 2వ లైన్లలో సీసీ డ్రెయిన్లు, సీసీ రోడ్లు, ఆర్‌సీసీ కల్వర్టులు ఏర్పాటు చేసేందుకు రూ.60 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తొలగించాలన్న కృతనిశ్చయంతో ఈ డ్రైన్లు, కల్వర్టులు నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. ప్రధాన రోడ్ల నుండి శివారు ప్రాంతాల వరకు సమానంగా మౌలిక వసతులు కల్పించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. కార్పొరేషన్ ఆర్థికంగా బలంగా ఉండటం, ప్రభుత్వం నుండి తక్షణ అనుమతులు రావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

# సీఎం సహాయనిధి... పేదల పాలిట వరం

**● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్**



ఉయ్యూరు (చైతన్యరథం): సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా రెండు విడతల్లో 26 మంది లబ్ధిదారులకు రూ.15,65,000 విలువైన చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ఈనాటి ఈ కార్పొరేట్ వైద్య వ్యవస్థలో పేద ప్రజలు అనారోగ్యం పాలైతే... అప్పులు చేసి మరి లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసివస్తుందనీ, అది దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా వైద్యం చేయించుకున్న బిల్లులు ఫైల్ రూపంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి పెట్టుకుంటే మరల ఆ డబ్బులు తిరిగి ఆ పేషంట్ ఖాతాలో చెక్కు రూపంలో జమ చేయడం జరుగుతుందని, ఈ పథకం పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిదని, ఈ పథకాన్ని పేద ప్రజలకు అందించడంలో మమ్మల్ని కూడా భాగస్వామ్యం చేసినందుకు నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు.

# గిరిజన యుకుడిపై వైసీపీ నాయకుడి దాడి

**● ఖండించిన టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్**



గిద్దలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే... వైసీపీ నాయకుల అరాచకాలకు ఆది, అంతం లేకుండా పోయిందని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్ వ్యాఖ్యానించారు. గిద్దలూరు నియోజకవర్గం మారుమూల ప్రాంతం కనీస సదుపాయాలు లేని అర్ధవీడు మండలం, బొమ్మిలింగం తండాల్లోని చెంచు యువకుడు దాసరి చిన్న ఎర్రన్న కూటమికి ఓటేశాడనే అక్కసుతో అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు యగ్గడి భద్రయ్య తాను చెప్పిన వారికి ఓటు వేయలేదంటూ దుర్భాషలాడి, ఇనుప రాడ్‌తో భౌతిక దాడి చేసి పక్కన ఉన్న కాలువలో పడేశారు. గాయపడిన యువకుడు అపార్మాక స్థితిలోకి వెళ్లగా, మెరుగైన వైద్య కోసం గుంటూరులోని హాస్పిటల్‌కి తరలించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు ఎం. ధారునాయక్ చేరుకొని బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. గిరిజనులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధారునాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యం.. నిజమైన సంతోషమే దేశానికి అసలైన స్వాతంత్ర్యం

**● కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



ప్రత్తిపాటి (చైతన్యరథం): సంపన్నులు సమాజంలోని అట్టడుగవర్గాలకు అండగా నిలవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం నెరవేర్చేక్రమంలో దాతలు సమాజహితానికి తమవంతు సేవలు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. పీ-4 పథకంతో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప ఆలోచన, అమలుకు కొంత సమయం పట్టినా.. దానివల్ల కలిగే ఫలితాలు ఎంతో గొప్పగా ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు. సామినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యడ్లపాడు మండలం బోయపాలెంలోని అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన బసవతారకం ఇండో అమెరికన్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**కేంద్రప్రభుత్వం పేదలకు ఉచిత ఆరోగ్యబీమా అందించాలి**

పేదల ఆరోగ్య రక్షణకోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషి చేయాలన్న ప్రత్తిపాటి.. ప్రజలకు ఉచిత వైద్యసేవలు, ఉచిత ఆరోగ్యబీమా అందించే దిశగా కేంద్రప్రభుత్వం ఆలోచించాలని, ఎన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అందించినా ప్రజల ఆరోగ్యానికి సాటిరావని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ ద్వారా పేదల ఆరోగ్యరక్షణకు అండగా నిలుస్తోందని, సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా పేదలవైద్యానికి అండగా నిలుస్తున్నప్పటికీ, ఇంకా చాలామంది పేద, మధ్యతరగతి వర్గాలు సరైన.. నాణ్యమైన కార్పొరేట్ వైద్యసేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యం... అసలైన సంతోషంతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం**

ప్రజల సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా ఉన్నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్టని ప్రత్తిపాటి చెప్పారు. అనేక రాష్ట్రప్రభుత్వాలు ఆర్థికసమస్యలతో ప్రజారోగ్యంపై సరైన దృష్టి పెట్టలేకపోతోందన్న ప్రత్తిపాటి.. కేంద్రప్రభుత్వం నూతన విధానాలతో దేశ ప్రజల ఆరోగ్యరక్షణ దిశగా ఆలోచన చేయాలన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ : పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన (చైతన్యరథం) : నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద స్త్రీ శక్తి (ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని, మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పథకం రోజువారీ కూలీ పనులు, వ్యాపారాలకు వెళ్లే మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, వారికి ఒక గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వానికి సుమారు 1942 కోట్ల రూపాయల అదనపు భారం పడనుందని ఆయన తెలిపారు. గత పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటినీ సమానంగా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ మహిళల తరపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి వెన్నంటి నిలబడి సహాయం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పథకం ద్వారా 5 రకాల పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులలో వారు ఉచితంగా ప్రయాణించవచ్చు, ఈ పథకం మహిళలు, ట్రాన్స్ జెండర్ల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది. ప్రయాణ సమయంలో చూపించవలసిన గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు ఏదైనా ఒకటి చూపించి మీరు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, భారీ సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

**● పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినతి**



అమరావతి / నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని కలిసి ప్రత్యేక అభ్యర్థన చేశారు. చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ, సచివాలయం 2వ బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశంలో తన సిఫార్సు లేఖను మంత్రికి అందజేశారు. గుడిమెట్ల గ్రామం చారిత్రాత్మకంగా ఎంతో విశేషతలు కలిగిన ప్రాంతమని ఎమ్మెల్యే సౌమ్య వివరించారు. ముఖ్యంగా, ద్వారక వెంకటేశ్వర స్వామి దేవాలయం నది పరివాహక ప్రాంతంలో కొండపై ఉండటం వల్ల ఇది ప్రకృతి సౌందర్యంతోపాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగి ఉందని తెలిపారు. గతంలో ఈ గ్రామంలో కృష్ణ పుష్కరాలు దిగ్విజయవంతంగా నిర్వహించబడ్డాయని, మంగళ హారతి కార్యక్రమం చక్కగా జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, గ్రామంలో ఇతర చారిత్రక దేవాలయాలు కూడా ఉండటం వల్ల ఇది పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. "గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే, రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపిరి లభిస్తుంది" అని ఎమ్మెల్యే సౌమ్య అభిప్రాయపడ్డారు. మంత్రి దుర్గేష్ ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా మరో అడుగుగా చూడవచ్చు. ప్రభుత్వం ఇప్పటికే పలు చారిత్రక స్థలాలను పర్యాటక కేంద్రాలుగా మార్చేందుకు కృషి చేస్తోంది. గుడిమెట్ల గ్రామ అభివృద్ధి ప్రాజెక్టు కూడా ఇందులో భాగమవుతుందని ఆశించవచ్చు.

# భేష్ బాగా పని చేశారు

## పులివెందుల, ఒంటిమిట్ట నేతలను, కార్యకర్తలను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



పులివెందుల, ఒంటిమిట్ట, (చైతన్యరథం): సీఎం నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో పులివెందుల, ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులలు కలిశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి, రానున్న ప్రతి ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి 2029 గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కార్యకర్తలకు, నాయకులకు చంద్రబాబు పిలుపునిచ్చారు. పులివెందులలో వైసీపీకి డిపాజిట్లు కూడా రాకుండా చేసినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత , పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఆర్ శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.



## హత్యాయత్నం చేసిన నేరంపై

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిని అరెస్టు చేయాలి

### టీడీపీ నేతల డిమాండ్, దిష్టిబొమ్మ దగ్ధం

దగదర్తి, (చైతన్యరథం): కావలిలో హత్యా రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని దగదర్తి మండల టీడీపీ ఇంచార్జ్ పమిడి రవికుమార్ చౌదరి అన్నారు. రెండు రోజుల క్రితం అన్నవరం క్వారీలో మాజీ ఎమ్మెల్యే కొంతమందిని రౌడీలను తీసుకువచ్చి తన అనుచరులతో డ్రోన్ కెమెరా ద్వారా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆచూకీ తెలుసుకొని హత్య చేయించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. దానికి నిరసనగా దగదర్తి కెనరా బ్యాంక్ దగ్గర నుంచి ఎల్లిపోడు రోడ్డు వరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి దిష్టిబొమ్మతో భారీ శవయాత్ర చేసి దగ్ధం చేశారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ హత్యాప్రయత్నం వెనుక ప్రధాన సూత్రధారైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు రాక ... దర్శి అభివృద్ధికి ఏరువాక

### టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): ఇటీవల దర్శి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా దర్శిలో డిగ్రీ కళాశాలకు పక్కా భవనాల నిర్మాణానికి అంచనాలను రూపొందించేందుకు సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించారు. దర్శి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏవీ కవిత, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభుదాస్, డీఈ రమణయ్య, ఏఈ జగదీష్, కలిసి స్థల పరిశీలన చేశారని అని డాక్టర్ లక్ష్మీ వివరించారు. సుమారు 17 కోట్లతో నిర్మాణాన్ని చేపట్టే దిశగా సీఎం చంద్రబాబు ను కోరామన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు డిగ్రీ కళాశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వెంటనే నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన అంచనాలు తయారు చేసి జిల్లా అధికారులకు పంపి ఆమోదం పొందాలని డాక్టర్ లక్ష్మి కోరారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, తూర్పు బీరాయిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు నిర్మాణం, 93 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ, ఉల్లగల్లు లింకు రోడ్డు నిర్మాణంతోపాటు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. దాదాపు 14 జూనియర్ కాలేజీలు ఉన్నాయని కానీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనాలు లేక తాత్కాలికంగా ప్రభుత్వ పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆమె వివరించారు. యువ గళం పాదయాత్రలో యువనేత లోకేష్ ఇచ్చిన హామీలో భాగంగా డిగ్రీ కాలేజీకి పక్క భవనాల నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి లేకుండా విధ్వంసమే అజెండాగా ప్రజల అవసరాలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రాజెక్టులను తిరిగి గుర్తుచేసే లక్ష్యంగా ఏడాదిన్నర కూటమి పాలనలో అభివృద్ధి అజెండాగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజల అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.



# పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

శింగనమల, (చైతన్యరథం): నియోజకవర్గం యల్లనూరు మండల వ్యవసాయ సహకార సంఘం( సింగిల్ విండో) అధ్యక్షుడు తరిగొప్పుల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నూతన సహకార సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ జరిగింది. హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ వెంకటేష్, రామలింగారెడ్డి, ఆలం వెంకట నరసనాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన ప్రతినిధులను ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు అభినందించారు.



# సొంతూరులో సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎద్దేవా

రాప్తాడు, (చైతన్యరథం): సొంత గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపు ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎద్దేవా చేశారు. ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, విద్యుత్ శాఖ అధికారులు, నాలుగు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించారు. సబ్ స్టేషన్‌లో శిలాఫలాకాన్ని ఆవిష్కరించి అధికారులతో కలసి ట్రాన్స్ ఫార్మర్స్ పరిశీలించారు. స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలోనే ఇక్కడ సబ్ స్టేషన్ మంజూరైతే.. తోపు సోదరుల దౌర్జన్యాలు, ముడుపులు, అరాచకాలతో నిర్మాణం జరగకుండా ఆపారన్నారు. గడువులోగా నిర్మాణం చేపట్టకపోవడం వల్ల సబ్ స్టేషన్ రద్దు చేయాలని నిర్ణయించారన్నారు. కానీ ఒక్కసారి రద్దయితే మళ్లీ మంజూరు చేయించడానికి సమయం పడుతుందన్నారు. ప్రకాష్ రెడ్డి స్వగ్రామం తోపుదుర్తి, గొరిదిండ్లలో సబ్ స్టేషన్ల నిర్మాణం కొనసాగించేలా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కోరామన్నారు. ఆయన అడిగిన వెంటనే గొరిదిండ్ల తోపుదుర్తితో పాటు ముత్తవకుంట్ల, రాప్తాడులో సబ్ స్టేషన్లు మంజూరు చేశారన్నారు. వీటి నిర్మాణ పనులు కూడా వేగంగా



జరుగుతున్నాయన్నారు. త్వరలోనే వాటిని ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంకా ప్రసన్నాయపల్లి, ఆలమూరు, మన్నీల, సోమలదొడ్డి, దాదులూరు, మద్దలచెరువు న్యామద్దల, ప్యాధిండి గ్రామాలలో కొత్త సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు కొబ్బరి కాయలు కొట్టడం, తనపై విమర్శలు చేయడం తప్ప ప్రకాష్ రెడ్డి చేసిందేమి లేదన్నారు. ఈ రోజు నా గ్రామంతో పాటు నీ గ్రామంలో కూడా సబ్ స్టేషన్ నిర్మించామని వివరించారు. రైతులను దృష్టిలో ఉంచుకునే ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రస్తుతం గొరిదిండ్ల సబ్ స్టేషన్ నిర్మాణం వలన వేల కుటుంబాలకి మేలు చేకూరుతుందన్నారు. గొరిదిండ్ల, డీకే తాండా, ముట్టాల, పాపంపల్లి మొదలైన గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. కొండపల్లి గ్రామానికి కూడా విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఆత్మకూరు మండలంలోనే 4 వందలకు పైగా ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్టు చెప్పారు. వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా, పార్టీలు చూడకుండా అడిగిన ప్రతి ఒక్కరికీ ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తున్నట్టు తెలిపారు. అయితే రైతులు, గృహ వినియోగదారులు పీఎం సూర్యఘర్ పథకం కింది సోలార్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనికోసం సబ్సిడీ కూడా అందజేస్తున్నట్టు చెప్పారు. దీనిని వినియోగించుకుంటే అసలు విద్యుత్ సమస్యే ఉండదన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అందుకే తాము ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.



## వైసీపీ నేతలు జనంలోకొస్తే
# చెంపలు ఛెళ్ళుమనడం ఖాయం

రాప్తాడు, (చైతన్యరథం): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేసేందుకు జనంలోకి వస్తున్న వైసీపీ నాయకులకు చెంప చెళ్ళుమనిపించడం ఖాయమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో మహిళల స్పందన తెలుసుకునేందుకు ఆమె ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. గొందిరెడ్ల గ్రామం నుంచి ఆత్మకూరు వరకు ఆమె మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే సునీత కూడా జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. అలాగే ఏ పని మీద ప్రయాణం చేస్తున్నారు.. బస్సులో ఉచితంగా రావడం వల్ల ఎంత మేర డబ్బు ఆదా అవుతోంది.. ఈ పథకం రావడం వలన మీకు ఉపయోగం ఉందా, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. వంటి వాటి గురించి తెలుసుకున్నారు. మహిళల నుంచి ఈ పథకం పై మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా స్త్రీ శక్తి పథకం అమలవుతుందా లేదా అనే అనుమానం చాలా మందికి ఉండేదన్నారు. కానీ మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. దీనిపై మహిళల్లో కూడా చాలా సంతోషం వ్యక్తమవుతోందన్నారు. ఇప్పటికే 60లక్షల మందికి పైగా మహిళలు ప్రయాణం చేశారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం విషయంలో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. కర్ణాటక ప్రాంతానికి వెళ్లే బస్సుల్లో ఏపీ బార్డర్ వరకు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించాలన్నారు. అలా చేయకపోతే చాలా మందికి ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి వరుసగా అమలు చేస్తున్నామన్నారు. గతంలో జగన్ రెడ్డి పార్టీలు చూసి పథకాలు ఇచ్చారన్నారు. ఇప్పుడు ప్రజలకు పథకాలు అమలు చేయడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆయన వద్దకు జనమే కాదు.. ఆపార్టీ లీడర్లు కూడా వెళ్లడం లేదన్నారు. పని లేక ఆ పార్టీ నాయకులను ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రజల వద్దకు వెళ్లి పథకాలు అందించడం లేదంటే వారు చెంప చెళ్లుమనిపిస్తారని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు.

**మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే సునీత ప్రయాణం**

# రాయలసీమ భగీరథుడు చంద్రబాబు

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి రఘునాథరెడ్డి, మారాల రిజర్వాయర్‌కు కృష్ణాజలాల విడుదల**

బుక్కపట్నం, (చైతన్యరథం)సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విడుదల చేశారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. రాయలసీమ ప్రాంతంలో హంద్రీ నీవా ప్రాజెక్టు రూపకర్త మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆరేనని గుర్తు చేశారు. హంద్రీనీవాను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చిన రాయలసీమ అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలో 193 చెరువులకు, 2 రిజర్వాయర్లు కృష్ణా జలాలతో నింపి ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తామన్నారు. రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి మారాల వరకు 370 కి మీ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా, తుంగభద్ర నీటితో పుట్టపర్తి నియోజవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. బుక్కపట్నం చెరువుతోపాటు ఆ ప్రాంతంలో 14 చెరువులకు నీరు ఇచ్చి బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్ కు 0.04 టీఎంసీల సామర్థ్యంతో నీటి నింపుతామన్నారు. కరువు సీమగా ప్రసిద్ధిగాంచిన రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించి రాయలసీమ అపర భగీరథుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాలదే చొరవ

**జనమందించిన అర్జీలను సచివాలయాలకు తీసుకెళ్లిన శ్రీరామ్**

ధర్మవరం, (చైతన్యరథం): మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సచివాలయాల బాట పట్టారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వినూత్నంగా శ్రీరామ్ మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఇప్పుడు శ్రీరామ్ సచివాలయాల వైపు మళ్ళారు. ధర్మవరం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని పార్థసారథి నగర్ 2, 30వ వార్డ్ పరిధిలోని దుర్గానగర్ సచివాలయాల వద్దకు స్వయంగా పరిటాల శ్రీరామ్ వెళ్లి అర్జీలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కూడా భాగస్వాములయ్యారు. ముందు ప్రతి అర్జీని సచివాలయం సిబ్బందితో చర్చించి, ఇది ఎందుకు పరిష్కారం కాలేదని ఆరా తీశారు. మీ పరిధిలో చేయదగిన వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది అన్ని అర్జీలు తీసుకుని సమస్య పరిష్కారానికి చేయాల్సిన ప్రక్రియను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామన్నారు. సచివాలయ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. జిల్లా స్థాయిలో చేయాల్సిన వాటిని అక్కడికి కూడా తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన వాటి గురించి కూడా ఉన్నతాధికారులకు, మంత్రులకు తెలియజేస్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకుడు బాధ్యత తీసుకుంటారన్నారు. మరోవైపు దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఆందోళన వదన్నారు. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పింఛన్లు పునరుద్ధరిస్తారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అనర్హులకు ఇంటి స్థలాలు, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. వీటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో అర్హులకు ఎక్కడా అన్యాయం జరగనివ్వమన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా హౌస్ మ్యాపింగ్ సమస్య అధికంగా ఉందని.. దీనిపై కూడా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు.



# తిరుమల ప్రతిష్టకు భంగం వాటిల్లితే ఉపేక్షించొద్దన్నారు

**సీఎం చంద్రబాబు ఆదేశాలను వెల్లడించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



మడకశిర, (చైతన్యరథం): మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు గురువారంమీడియాతో మాట్లాడారు. తిరుమల విషయంలో ఎటువంటి దుర్ఘటనలు జరిగితే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో అధికారులను పిలిపించి కఠినంగా ఆదేశించారని పేర్కొన్నారు. గతంలో భూమన కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి చైర్మన్లుగా ఉన్న సమయంలో వీవీఐపీ టికెట్ల దుర్వినియోగం, అవినీతి, అక్రమాలు, అనవసర ఆర్భాటాలతో టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పారదర్శకంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఆయనకు కేటాయించిన 100 టికెట్లలో 50-60 మించకుండా మాత్రమే వినియోగించినట్లు వివరించారు. సాధారణ భక్తులకు ఏ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. సామాన్య భక్తులకు అన్నప్రసాదం, శుభ్రత, వసతి వంటి అన్ని సౌకర్యాలు మెరుగ్గా కల్పిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా చైర్మన్, అధికారులు కట్టుబడి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో చైర్మన్ ఛాంబర్ చుట్టూ రాజకీయ హంగామాలు, బంధువుల ఆర్భాటాలు కనిపించేవన్నారు. నాయుడు నాయకత్వంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం టీటీడీ ప్రతిష్ఠను కాపాడుతూ ముందుకు సాగుతుంటే, అనవసర ఆరోపణలు చేస్తున్నారని, భక్తుల విశ్వాసం దెబ్బతీయాలని ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో టీటీడీని ఎంత దిగజార్చాలో అంతగా చేసి వదిలారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పునరుద్ధరణకు కృషి చేస్తోందని రాజు వ్యాఖ్యానించారు.




## అగ్ని- 5 ప్రయోగం విజయవంతం

### క్షిపణి రంగంలో మరోసారి సత్తా చాటిన భారత్

క్షిపణి రంగంలో భారత్ మరోసారి తన సత్తా చాటుకుంది. మధ్యమ శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. అయిన 'అగ్ని-5'ను బుధవారం విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ పరీక్షా కేంద్రంలో జరిగిన ఈ ప్రయోగంలో 'అగ్ని-5' అన్ని సాంకేతిక, కార్యనిర్వాహక ప్రమాణాలను పాటిస్తూ లక్ష్యాన్ని ఛేదించిందని రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విజయం భారత వ్యూహాత్మక సైనిక సామర్థ్యాన్ని చాటి చెప్పిందని వెల్లడించింది. భారత అణ్వాయుధ కార్యకలాపాల నిర్వహణ, నియంత్రణలకు బాధ్యత వహించే స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ పర్యవేక్షణలో ఈ ఖండాంతర క్షిపణి పరీక్ష జరిగింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేస్తున్న ఈ క్షిపణి పరిధి 5 వేల కిలోమీటర్లు. ఒకేసారి మూడు అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లి.. ఫైర్ చేసే సామర్థ్యం ఈ క్షపణి భారత్‌కు మరో శక్తివంతమైన ఆయుధంగా సిద్ధమయింది.

## కేరళ ఎమ్మెల్యే నైతిక బాధ్యత

### విపక్షాల ఆరోపణలతో కాంగ్రెస్ పదవికి రాజీనామా



కేరళ కాంగ్రెస్‌లో ఓ నటి ఆరోపణలు కలకలం రేపాయి. దీంతో ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు రాహుల్ మామకుటత్తిల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పాలక్కడ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కూడా ఉన్నారు. అదూర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తన రాజీనామాను ప్రకటించారు. తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఓ ప్రముఖ పార్టీకి చెందిన యువనేత తనతో అనుచితంగా వ్యవహరిస్తున్నాడని, మూడేళ్లుగా వేధిస్తున్నారంటూ రీని జార్జ్ అనే నటి ఓ ఇంటర్వ్యూలో ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆ పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లినా, ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. రాహుల్ పేరును ఆమె నేరుగా ప్రస్తావించనప్పటికీ, భాజపా, సీపీఎం శ్రేణులు ఆయన ప్రమేయం ఉందని ఆరోపిస్తున్నాయి. రాజీనామా చేయాలని నిరసనలు చేపడుతున్నాయి. ఈ వ్యవహారంపై పార్టీలో అంతర్గత విచారణ చేపట్టినట్లు, దోషులు తప్పించుకోలేరని కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రకటించారు. ఈ పరిణామాల నడుమే యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా ప్రకటించారు. "నాపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ పెద్దలతో మాట్లాడాను. వారెవరూ నన్ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయలేదు. ఆ నటి నా స్నేహితురాలు, ఆమె ఆరోపణలు చేసిన వ్యక్తి నేను కాదని నమ్ముతున్నాను. నేను ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడలేదు" అని పేర్కొన్నారు.

# అపరిశుభ్రతకు ఆనవాళ్ళుగా మన రైళ్లు

- భారత రైల్వే సౌకర్యాలపై ఫిర్యాదుల వెల్లువ
- పార్లమెంటుకు నివేదిక సమర్పించిన కాగ్



భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలకు సంబంధించి భారీస్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక ఏడాది (2022-23) కాలంలో టాయిలెట్లు, వాష్ బేసిన్లలో నీళ్లు లేవని పేర్కొంటూ లక్ష ఫిర్యాదులు వచ్చినట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను పార్లమెంటుకు అందించింది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో భాగంగా కేవలం ఒక్క 2022-23 ఏడాదిలోనే టాయిలెట్లు, వాష్ బేసిన్లలో నీళ్లు లేవని 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు గుర్తించింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్లు ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో వినియోగంలోలేవని పేర్కొంది. మరోవైపు క్లీన్ ట్రైన్ స్టేషన్ కార్యక్రమం ఉద్దేశం మంచిదే అయినా, నిర్వహణ వైఫల్యం వల్ల పూర్తి స్థాయి సేవలు అందించలేక పోతోందని విమర్శించింది. అయితే, ఆన్‌బోర్డు హౌస్‌కీపింగ్ సర్వీసులపై మాత్రం ప్రయాణికులు సంతృప్తితో ఉన్నట్లు తెలిపింది.

సుదూరం ప్రయాణించే రైళ్లలో బయో టాయిలెట్ పరిశుభ్రతపై ఎంపిక చేసిన 36 రైళ్లలో సర్వే చేయగా.. ఐదు జోన్లలో 50శాతం మంది ప్రయాణికులు మాత్రమే సంతృప్తి వ్యక్తంచేశారు. మరో రెండు జోన్లలో ఇది 10శాతం కంటే తక్కువగా ఉంది. రైళ్లలో పరిశుభ్రత కార్యకలాపాలకు సంబంధించిన బడ్జెట్, ఖర్చులను పరిశీలించిన కాగ్.. తుది కేటాయింపుల కంటే వాస్తవిక ఖర్చులు కొన్ని జోన్లలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. ప్రజారోగ్యం, భద్రతపై ప్రభావం చూపుతున్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కోచ్‌లలో ఖచ్చితమైన పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని భారతీయ రైల్వేకు సూచించింది.

# అంతరిక్షయాన అనుభవం అద్భుతమైనది

## శుభాంశు శుక్లా వెల్లడి




అంతరిక్షయానం కోసం చాలా శిక్షణ తీసుకున్నట్లు భారత వ్యోమగామి కెప్టెన్ శుభాంశు శుక్లా తెలిపారు. ఢిల్లీలో ఆయన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతరిక్షంలో తన అనుభవాలను పంచుకున్నారు. "ఇది దేశం మొత్తానికి చెందిన మిషన్ అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నేర్చుకున్న దాని కంటే. అంతరిక్షంలో అనుభవం చాలా భిన్నంగా ఉంటుంది. అక్కడి నుంచి చూస్తే భూమి చాలా అద్భుతంగా కనిపించింది. యాక్సియం మిషన్ కోసం చాలా కష్టపడి పనిచేశాం. మన శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడ్డారు. ఐఎస్ఎస్ నుంచి కొన్ని ఫొటోలు తీసుకొచ్చాం. ఏడాదిగా ఈ మిషన్ కోసం ఎంతో సమాచారం సేకరించాను. ఈ సమాచారం గగన్ యాన్ మిషన్‌కు ఉపయోగపడుతుంది. ప్రతి భారతీయుడి కలను నెరవేర్చడం నాకు గర్వ కారణం" అని తెలిపారు. "అంతరిక్షయానం కోసం శరీరాన్ని సిద్ధం చేసుకోవడం మరచిపోలేని అనుభవం. అంతరిక్షయానం ఎంతో జ్ఞానాన్ని ఇచ్చింది. ఈ మిషన్‌ను చేపట్టడంపై భారత ప్రభుత్వానికి, ఇస్రోకు, శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలని శుభాంశు తెలిపారు. ఇక డిసెంబర్లో తొలి గగన్యాన్ టెస్టు మిషన్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. వ్యోమగాములు ధరించే ప్రత్యేక జాకెట్‌తో లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి వచ్చారు. తనతోపాటు ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లిన త్రివర్ణ పతాకాన్ని, యాక్సియం-4 మిషన్‌కు సంబంధించిన జ్ఞాపికను శుక్లా ప్రధానికి అందజేశారు.



## పొత్తులు కాదు, అస్తిత్వమే ముఖ్యం

- తమిళ నటుడు విజయ్ స్పష్టీకరణ
- తమ భావజాల శత్రువు భాజపా, రాజకీయ విరోధి డీఎంకే అని

టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ పేర్కొన్నారు. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీకి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపునూ తడతామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను ఉధృతం చేసిన ఆయన.. మదురైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఘాటుగా మాట్లాడారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. "కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే ప్రాధాన్యం ఇస్తామన్నారు. భాజపాతో చేతులు కలిపే ప్రసక్తే లేదన్నారు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయన్నారు. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలని ప్రశ్నించారు. తమిళ అస్తిత్వాన్ని ప్రతి పక్షాలు తగ్గిస్తున్నాయన్నారు. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తామన్నారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారని విమర్శించారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అని విజయ్ విమర్శలు గుప్పించారు. 2024 ఫిబ్రవరిలో టీవీకేను స్థాపించినప్పటి నుంచి భారీ సభను నిర్వహించడం ఇది రెండోసారి. గతేడాది విల్లుపురం జిల్లాలోని విక్రవందిలో తొలి సభ నిర్వహించారు.

# ఢిల్లీ పోలీస్ కమిషనర్ బదిలీ

- కొత్త కమిషనర్‌గా సతీష్ గోల్చా
- సీఎం రేఖాగుప్తాపై దాడి నేపథ్యంలో తాజా పరిణామాలు
- దిల్లీ నూతన పోలీస్ కమిషనర్గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా



నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశిభూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటిరోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం దిల్లీ డీజీ (జైళ్లు)గా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హెూంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదిలా ఉండగా..సంజయ్ అరోరా పదవీ విరమణ నేపథ్యంలో ఆగస్టు 1న దిల్లీ సీపీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎస్బీకే సింగ్.. హెూంగార్డ్స్ డీజీగా కొనసాగనున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్' కార్యక్రమంలో దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు, పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజ్భేయ్ ఖిల్జీబాయ్ (41)గా గుర్తించారు. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదుచేసి విచారిస్తున్నారు. ఢిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# కీవ్‌పై విరుచుకుపడిన రష్యా

- 574 డ్రోన్లతో అతిపెద్ద దాడి..
- ఆరోపించిన ఉక్రెయిన్ వైమానిక దళం
- శాంతి చర్చలవేళ అనూహ్య పరిణామం



ఒకపక్క శాంతి చర్చలప్రక్రియ కొనసాగిస్తూనే.. రష్యా తమపై దాడులకు తెగబడుతుందని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. తాజాగా రష్యా జరిపిన భారీ దాడి.. ఈ ఏడాది మొత్తంమీద యుద్ధంలో చోటుచేసుకున్న అతి పెద్ద దాడిగా అభివర్ణించింది. రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తుండటం తెలిసిందే. దీనిపై ఇరుదేశాల అధినేతలతో భేటీ అయ్యి చర్చలు సైతం జరిపారు. ఈక్రమంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 500కుపైగా డ్రోన్లతో రష్యా విరుచుకు పడిందని కీవ్ గగ్గోలు పెడుతోంది. ఉక్రెయిన్ వైమానిక దళం ఈమేరకు గురువారం ఓ ప్రకటన లో పేర్కొంది. తమ దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా దాడి జరిగినట్టు పేర్కొంది. 574 డ్రోన్లు, 40 క్షిపణులు తమవైపు దూసుకువచ్చాయని వెల్లడించింది. రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ ఏడాది ఇదే అతిపెద్దదని పేర్కొంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. 15మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు.

కాగా.. పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రధాన అమెరికన్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థపై రష్యా దాడి చేసిందని ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబిహా పేర్కొన్నారు. అయితే, దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. సుమారు నాలుగేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధం కొనసాగుతుంది. దీని ముగింపునకు ఇటీవల కీలక అడుగులు పడ్డాయి. అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ భేటీ అయ్యి కీవ్‌లో శాంతి నెలకొల్పడంపై చర్చించారు. ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం జరగనప్పటికీ.. అవి సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోపాటు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తోపాటు ఐరోపాకూ అమెరికా నుంచి భద్రతాపరంగా హామీ కావాలని వారు కోరారు. ఈ క్రమంలోనే పుతిన్, జెలెన్‌స్కీల మధ్య త్రైపాక్షిక భేటీ ఏర్పాటు చేస్తానని ట్రంప్ చెప్పారు. ఇది ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈనేపథ్యంలో రష్యా దాడులు చేయడం గమనార్హం.



## మీరే గట్టిగా తగులుకోవాలి!

- వైట్‌హౌస్‌ను అభ్యర్థిస్తున్న కీవ్
- ద్వైపాక్షిక చర్చలపై జెలెన్‌స్కీ వ్యాఖ్య

ద్వైపాక్షిక చర్చలకు రష్యా సానుకూలంగా స్పందించేలా అమెరికా గట్టిగా కలుగజేసుకోవాలని ఉక్రెయిన్ అభ్యర్థించింది. తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గురువారం స్పందిస్తూ భూభాగం విషయంలో రష్యా ఎలాంటి రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందోనన్న విషయంపై స్పష్టత లేదన్నారు. తమ ఆఫర్ ఏమిటో తెలియాలంటే ముందు మాస్కో విషయం వెల్లడికావాలన్నారు.

ఇక జకర్‌పట్టియ ప్రాంతంలో రష్యా జరిపిన దాడిలో అమెరికన్లు సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారని జెలెన్‌స్కీ తెలిపారు. ఈ యుద్ధాన్ని ముగించేందుకు అర్థవంతమైన చర్చలకువారు సిద్ధంగా ఉన్నారా? అనే విషయంలో ఎటువంటి సంకేతాలు వెలువడలేదన్నారు. ఈ క్రమంలో బలమైన ఒత్తిడి, ఆంక్షలు, టారిఫ్‌లు అవసరమని అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక చర్చల అంశంపై తాము తొలుత అంగీకారం తెలిపామని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కానీ, రష్యన్లు మాత్రం సిద్ధంగా లేరన్నారు. అదే సమయంలో చర్చలకు వేదికగా ఎంపికచేసిన బుడాపెస్ట్ కూడా ఓసవాలేనని పేర్కొన్నారు.హంగేరీ, రష్యా అత్యంత సన్నిహిత దేశాలు. గతంలో ఈ దేశం ఇరు దేశాల చర్చలకు వేదికగా ఉంటామని ఆఫర్ ఇచ్చింది.

రష్యా దళాలు 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి ఆక్రమణ మొదలుపెట్టింది. ఇప్పటికే 20శాతం భూభాగాన్ని ఆక్రమించేసింది. క్రమంగా మాస్కో దళాలు తూర్పుదిశగా ముందుకు వెళుతున్నాయి. ఇక ఈ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో శ్రమిస్తున్నారు. ఇరుదేశాలు కొంత భూమి వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ గడ్డపైకి తమ సైన్యాన్ని పంపేది లేదని ట్రంప్ స్పష్టం చేసినట్టు వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ ఇటీవలే వెల్లడించారు. గగనతలం లేదా ఇతర మార్గాల్లో సాయమందించే విషయం కాదనలేమని ఆమె తెలిపారు.“ఉక్రెయిన్‌కు అమెరికా గగనతల రక్షణకల్పిస్తుందా?” అని విలేకరులు ప్రశ్నించగా, అందుకు అవకాశం ఉందని ఆమె బదులిచ్చారు.

# అమెరికా వాదనలు గందరగోళం

- రష్యానుంచి చమురు కొనుగోలుపై జైశంకర్
- సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కొందామని రష్యాకు పిలుపు



రష్యానుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యానుంచి చమురు కొనుగోలు వ్యవహారంలో అగ్రరాజ్యం చేస్తున్న వాదనలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యానుంచి చమురు కొనుగోలు సహా అన్ని చర్యలూ తీసుకోవా లని అమెరికా కొన్నేళ్లుగా చెబుతున్నట్టు గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యం వాదనల వెనుక ఉన్న లాజిక్ విషయంలో గందరగోళంగా ఉన్నట్లు చెప్పారు.

“రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తోన్న దేశం భారత్ కాదు. చైనా ఆ పని చేస్తోంది. అదే విధంగా ఎల్ఎన్‌ని కూడా మేం ఎక్కువగా కొనుగోలు చేయడంలేదు. ఐరోపా సమాఖ్య పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. 2022 తర్వాత రష్యాతో అత్యధిక వాణిజ్య వృద్ధి నమోదైన దేశం కూడా భారత్ కాదు. కొన్ని దక్షిణ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యానుంచి చమురు కొనుగోలు సహా ఆయా చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా అమెరికా చెబుతోంది. మేం అగ్రరాజ్యంనుంచి కూడా చమురు కొనుగోలుచేస్తున్నాం. ఆ పరిమాణం కూడా పెరిగింది” అని జైశంకర్ తెలిపారు.

ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జైశంకర్.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ తదితరులతో భేటీ అయ్యారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరుదేశాలు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన.. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యానుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ ఈ కీలక పర్యటన చేపట్టిన జైశంకర్... ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకుసాగాలన్నారు.

# అణ్వాయుధ విస్తరణలో ఉ.కొరియా

**చైనా సమీపంలో నెలకొల్పిన క్షిపణి స్థావరం - తూర్పు ఆసియా, అమెరికాకు ముప్పేనంటున్న నిపుణులు**



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో తమ అణ్వాయుధ శక్తిని విస్తృతం చేయడానికి ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఉత్తర కొరియా ఆయుధ సంపత్తికి సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. కిమ్ సేనలు చైనా సమీపంలోని తమ రహస్య స్థావరంలో దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధాలను మోహరించినట్టు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. చైనా సరిహద్దుకు 27 కి.మీ. దూరంలోని సిన్‌పుంగ్‌లో ఈ క్షిపణి స్థావరం ఉన్నట్టు తెలుస్తోంది. చైనా సరిహద్దు నుంచి 27 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిన్‌పుంగ్‌లోని స్థావరంలో అణ్వాయుధ సామర్థ్యం గల ఆరునుంచి తొమ్మిది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, వాటి మొబైల్ లాంచర్లతో ఉత్తర కొరియా ఓ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. దీనిద్వారా కిమ్ ప్రభుత్వం తమ సైనిక, అణుసామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం.. సంక్షోభం లేదా యుద్ధ సమయాల్లో ఈ లాంచర్లు, క్షిపణులను రహస్య స్థావరంనుంచి తరలించి ప్రత్యేక వార్హెడ్ నిల్వ, రవాణా యూనిట్లలో చేర్చే అవకాశం ఉంది. అయితే ఇలాంటి ప్రమాదకర ఆయుధాలతో తూర్పు ఆసియా, అమెరికాకు ముప్పు పొంచి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా చేపట్టిన సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అవి మునుపటికంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రహస్య స్థావరం గురించి వార్తలు బయటకు రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఈ రహస్య క్షిపణి స్థావరంపై స్పష్టతనివ్వాలని దక్షిణ కొరియా రక్షణ మంత్రిత్వశాఖను పలువురు నిపుణులు కోరినప్పటికీ.. ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదని నివేదికలు పేర్కొన్నాయి.

# ఆసియాకప్‌లో పాక్‌తో ఆడుతామా?

◆ క్రీడా మంత్రిత్వ శాఖ ఏమందంటే...

ఆసియా కప్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో ఇండియా, పాకిస్తాన్ మ్యాచుల గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే భారత్ పాకిస్తాన్‌తో ఆడాలా వద్దా అనే విషయంలో క్రీడా మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆ సందేహాల న్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టింది. భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక క్రీడా ఈవెంట్లు జరగవు. అంటే భారత జట్టు పాకిస్తాన్‌లో ఆడేందుకు వెళ్లదు, అలాగే పాకిస్తాన్ జట్టు ఇండియాలో ఆడేందుకు రాదు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఇది కేవలం క్రికెట్‌కు మాత్రమే కాదు, ఇతర క్రీడలకు కూడా వర్తిస్తుంది. కానీ, ఇంటర్నేషనల్ లేదా మల్టీనేషనల్ ఈవెంట్ల విషయంలో ఫ్లెక్సిబిలిటీ ఉంటుందని క్రీడా మంత్రిత్వ శాఖ తెలిపింది.

**ఇంటర్నేషనల్ ఈవెంట్లలో గ్రీన్ సిగ్నల్**

ఇంటర్నేషనల్ టోర్నమెంట్లలో భారత్, పాకిస్తాన్ జట్లు ఆడేందుకు అవకాశం ఉంది. అంటే రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు పాకిస్తాన్‌తో ఆడుతుంది. అయితే ఈ మ్యాచ్‌లు భారత్‌లో లేదా పాకిస్తాన్‌లో కాకుండా న్యూట్రల్ వేదికల్లో జరుగుతాయి. అందుకే ఈ సారి ఆసియా కప్‌ను ఇండియా హోస్ట్ చేస్తున్నా అన్ని మ్యాచ్‌లూ యూఏఈలో జరగనున్నాయి. అలాగే, ఈ ఏడాది పాకిస్తాన్ హోస్ట్ చేసిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు తన మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడింది.



**వరల్డ్ కప్‌లోనూ అదే ఫార్ములా**

వచ్చే ఏడాది భారత్‌లో జరగబోయే మహిళల వరల్డ్ కప్‌లో కూడా పాకిస్తాన్ మహిళల జట్టు తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో ఆడనుంది. అలాగే 2026 టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కూడా శ్రీలంకలోనే జరుగుతుంది. ఇండియా హోస్ట్‌గా ఉన్నప్పటికీ. ఈ న్యూట్రల్ వేదికల ఫార్ములాతో రెండు జట్లూ తమ అభిమానులకు హై వోల్టేజ్ మ్యాచ్‌లను అందించనున్నాయి.

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ గురించి కూడా.. ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, శిఖర్ ధవన్, యువరాజ్‌సింగ్ వంటి ఆటగాళ్లు ఇండియా ఛాంపియన్స్ ఆడారు. వీళ్లు పాకిస్తాన్ జట్టుతో రెండు సార్లు, అందులో ఫైనల్ కూడా ఆడకుండా నిరాకరించారు. కానీ, ఈ టోర్నమెంట్ ఏ అధికారిక క్రికెట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరగలేదు. అంతర్జాతీయ స్థాయి కూడా కాదు. కాబట్టి ఈ నిర్ణయం అధికారిక క్రికెట్‌కు సంబంధం లేదు.



## సెమీస్‌లో జెస్సికా జోడీ

**- కొలిన్స్ జంట కూడా**

**- యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ ఈవెంట్**

న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో టాప్ సీడ్ జెస్సికా పెగుల, డేనియల్ కొలిన్స్ జోడీలు సెమీసకు చేరుకున్నాయి. క్వార్టర్స్‌లో అమెరికా-బ్రిటన్ జంట పెగుల-జాక్ డ్రేపర్ 4-1, 4-1తో ఆంద్రీవ-మెద్వెదేవ్ జంటపై గెలిచింది. అమెరికా జోడీల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కొలిన్స్-క్రిస్టియన్ హ్యారిసన్ 4-1, 5-4(2)తో టేలర్ టౌన్‌సెండ్-షెల్టన్‌పై గెలిచి ఫైనల్-4కు అర్హత సాధించింది. సెమీసలో మూడో సీడ్ ఇగా స్వియటెక్-కాస్పర్ రూడ్‌తో జెస్సికా పెగుల జంట, డిఫెండింగ్ చాంప్ సారా ఎరాని-ఆంద్రియా వవస్సోరి జోడీతో కొలిన్స్-హ్యారిసన్ ద్వయం అమీతుమీ తేల్చుకోనుంది.

**రదుకాను జంటకు షాక్**

భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఎమ్మా రదుకాను-కార్లోస్ అల్కారజ్ జంటకు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. బ్రిటన్-స్పెయిన్ జోడీ రదుకాను-అల్కారజ్ 2-4, 2-4తో టాప్ సీడ్ పెగుల-డ్రేపర్ చేతిలో, సెర్బియా జోడీ జొకోవిచ్-ఓల్గా దానిలోవిచ్ 2-4, 3-5తో మిర్రా ఆంద్రీవ-డానిల్ మెద్వెదెవ్ చేతిలో ఓడింది. జ్వెరెవ్-బెలిండా బెనిసిక్ 0-4, 3-5తో కొలిన్స్-హ్యారిసన్ చేతిలో చిత్తయింది.

**హగ్‌కు నో**

మ్యాచ్ ముగిసిన తర్వాత బ్రిటన్ ప్లేయర్ డ్రేపర్‌కు రదుకాను హగ్ ఇవ్వకపోవడం చర్చనీ యాంశంగా మారింది. డ్రేపర్ హగ్ ఇవ్వడానికి ప్రయత్నించినా.. రదుకాను ఇష్టం లేనట్టుగా తప్పుకొంది. రదుకాను ఎందుకు ఇలా వ్యవహరించిందనేది ఎవరికీ అర్థం కాలేదు. అయితే, మ్యాచ్‌లో డ్రేపర్ తనను లక్ష్యంగా చేసుకుని ఆడటంపై రదుకాను కినుక వహించినట్టు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## వన్డే కెప్టెన్సీ అయినా ఇస్తారా?

టీ20 ఫార్మాట్‌తో జరగనున్న ఆసియా కప్ కోసం బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. అందులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్‌కు డిప్యూటీగా శుభమన్ గిల్‌ను నియమించింది. ఇటీవల మంచి ఫామ్ కనబరిచినా శ్రేయస్‌కు మొండిచేయి ఎదురుకావడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. తాజాగా మరో కథనం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటివరకూ మూడు ఫార్మాట్లకు ఒకే సారథిని నియమిద్దామని అనుకుంటోన్న మేనేజ్‌మెంట్ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత టెస్టు జట్టుకు సారథిగా శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. టీ20లకు సూర్యకుమార్ యాదవ్.. వన్డేలకు రోహిత్‌శర్మ నాయకత్వ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు గిల్‌ను పొట్టి ఫార్మాట్‌కు వైస్ కెప్టెన్ చేయడంతో భవిష్యత్తులో అతడికే సారథ్యం అప్పగిస్తారని ఖరారు అయిపో



యింది. ఇక రోహిత్‌శర్మ వచ్చే వన్డే ప్రపంచ కప్ వరకూ ఆడాలనే లక్ష్యంతో ఉన్నాడు. అయితే రోహిత్‌ను వన్డే సారథ్యం నుంచి తప్పించి శ్రేయస్సు వరల్డ్ కప్ 2027 వరకూ నియమిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ తర్వాత కూడా గిల్‌ను ఏకైక సారథిగా చేయకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**వర్క్ లోడ్ కారణంగానేనా?**

ఇంతకుముందు మూడు ఫార్మాట్లకు ఒకే సారథిగా ఉన్నా పెద్దగా ఒత్తిడి ఉండేది కాదు. అప్పుడు ఇన్ని టోర్నీలు, సిరీస్‌లు ఉండేవి కావు. కానీ, ఇప్పుడు టెస్టుల్లో ఛాంపియన్‌షిప్, వన్డేల్లో వరల్డ్‌కప్ తోపాటు ఛాంపియన్స్ ట్రోఫీ మళ్లీ రావడం, టీ20ల్లో వరల్డ్ కప్.. ఇలా టోర్నీలూ ఎక్కువైపోయాయి. ఇక ఆసియాకప్ ఎలానూ రెండేళ్లకొకసారి వస్తూనే ఉంది. క్రికెట్ క్యాలెండర్ బిజీగా మారిపోయింది. దీంతో కెప్టెన్‌పై వర్క్‌లోడ్ అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మకు 38 ఏళ్లు దాటాయి. వన్డే ప్రపంచకప్ నాటికి అతడికి 40 అవుతాయి. గిల్‌పై బాధ్యతలు అప్పగించాలని తొలుత మేనేజ్‌మెంట్ భావించింది. కానీ, వర్క్ లోడ్ కారణంగా అతడి ప్రదర్శనపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో వన్డేలకు రోహిత్ బదులు శ్రేయస్‌ను సారథిగా నియమిస్తే బాగుంటుందనే వాదనా ఉంది. ఆసియా కప్ తర్వాత సెలక్షన్ కమిటీ సమావేశమై రోహిత్, విరాట్ భవితవ్యంపై చర్చిస్తారని.. శ్రేయస్‌ను కెప్టెన్‌గా చేస్తారన్న కథనాలు వచ్చాయి.



## హర్మన్‌ప్రీత్ సారథ్యంలో..

**ఆసియా కప్‌నకు భారత హాకీ జట్టు**

న్యూఢిల్లీ: ఆసియాకప్ హాకీ టోర్నమెంట్‌కు భారత జట్టును ప్రకటించారు. ఈనెల 29 నుంచి వచ్చే నెల 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఈ మెగా ఈవెంట్ జరగనుంది. ఇందులో పాల్గొనే 18 మందితో కూడిన భారత జట్టును రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ముందుండి నడిపించనున్నాడు. కాగా జట్టులో పెద్దగా మార్పులు లేవు. కాకపోతే ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన మిడ్ ఫీల్డర్ రాజీందర్‌సింగ్, ఫార్వర్డ్ ఆటగాళ్లు శిలానంద్ లక్రా, దిల్‌ప్రీత్ సింగ్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఇక ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు వచ్చే ఏడాది ఆగస్టులో నెదర్లాండ్స్, బెల్జియం వేదికలుగా జరిగే ప్రపంచకప్‌కు నేరుగా బెర్త్ దక్కనుంది.

# ఒలింపిక్స్‌కు బిడ్ వేయండి..సహకరిస్తాం


**◆భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు**

భారీ క్రీడా సమరాలను నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఒలింపిక్స్ 2036 నిర్వహణ కోసం భారత ప్రభుత్వం బిడ్ వేసేందుకు సిద్ధమైంది. మరికొన్ని రోజుల్లో బిడ్డింగ్ ప్రక్రియ మొదలుకానుంది. అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగా క్రీడల నిర్వహణ కోసం భారత్ ఏర్పాట్లు చేయనుంది. అయితే ఈ విషయంలో ఏమైనా సహాయసహకారాలు అవసరమైతే అందించడానికి తాము సిద్ధమని ఆస్ట్రేలియా ప్రకటించింది. భారీ క్రీడా సంగ్రామం నిర్వహణలో నమ్మకమైన భాగస్వామిగా ఉంటామని హామీ ఇచ్చింది. దీనితో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగవుతాయని వెల్లడించింది. ఈమేరకు ఆస్ట్రేలియా హై కమిషనర్ ఓ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

"ఆస్ట్రేలియా 2032 ఒలింపిక్స్ నిర్వహించనుంది. మరోవైపు భారత్ ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్‌తో పాటు ఆసియా గేమ్స్ నిర్వహణ కోసం సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య దీనిపై చర్చలను విస్తృతం చేయాలని అనుకుంటున్నాం. భారత్ మంచి భాగస్వామ్యం కలుగుతుందని మేం భావిస్తున్నాం. భారీ క్రీడా సంబరాలు నిర్వహించిన అనుభవం మాకుంది. గత ఒలింపిక్స్‌లోనూ మా అథ్లెట్లు అద్భుతాలు చేశారు. పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచాం. పెద్ద టోర్నీలను ఎలా నిర్వహించాలో భారత్‌కు తెలుసు. అయితే ఒలింపిక్స్ వంటి మహా క్రీడాసంగ్రామం ఎన్నో విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. స్టేడియాల నిర్మాణం, మార్కెటింగ్, భద్రత, టికెట్ల అమ్మకం, అథ్లెట్లకు ఏర్పాట్లు.. ఇలా చాలా అంశాలు ప్రభావితం చేస్తాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రీడా మైదానాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. ఒలింపిక్స్‌నిర్వహించడంలో పెద్ద ఇబ్బందేమీ ఉండదు" అని హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు.

**ఆస్ట్రేలియా అనుభవం ఇదీ..**

ఆస్ట్రేలియా ఇప్పటివరకు రెండుసార్లు ఒలింపిక్స్కు ఆతిథ్యం ఇచ్చింది. మెల్బోర్న్ వేదికగా 1956లో,



సిడ్నీలో 2000లో ఒలింపిక్స్ పోటీలు జరిగాయి. ఇప్పుడు మూడోసారి సిద్ధమవుతోంది. ఇక 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ను నిర్వహించింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఒలింపిక్స్ నిర్వహణ విషయంలో సహాయ సహకారాలు అందించేందుకు మద్దతు తెలిపింది.



# చిరు ఫ్యాన్స్‌కి పండగే

మెగాఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ చిత్రం 'విశ్వంభర'. చిరు బర్త్‌డే సందర్భంగా మేకర్స్ తాజాగా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు వశిష్ట ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లుగా విశ్వంభర చిత్రం నెక్స్ట్ లెవెల్ మూవీ అని గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. లోకాలలో ట్రావెల్ చేసే కాన్సెప్ట్‌తో సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు మేకర్స్. ఇక ఈ సినిమాకు ఆయువుపట్టుగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఉండనుందని చిత్ర యూనిట్ చెబుతూ వస్తోంది. వారు చెప్పినట్లుగానే గ్లింప్స్‌లో గ్రాఫిక్స్ వర్క్ ఓ రేంజ్‌లో ఉంది. ఈ గ్లింప్స్‌లో విశ్వంభరలో ఏం జరిగిందనే ప్రశ్నకు కొంతమేర క్లూ ఇచ్చారు. సినిమాలో యాక్షన్‌కు ఏమాత్రం కొదువ లేదని చిరు ఫైట్ సీన్ చూస్తే అర్థమవుతుంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న సినిమా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయమని గ్లింప్స్ చూసిన ఫ్యాన్స్ జోస్యం చెబుతున్నారు. ఇక ఈ చిత్రాన్ని 2026 వేసవి కానుకగా రిలీజ్ చేయనున్నారు. ఇదిలావుంటే -దర్శకుడు అనిల్ రావిపూడితో చిరు చేస్తున్న ఎంటర్టైనర్ నుంచీ మంచి ట్రీట్ ఇస్తున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు.

ఈ సినిమా తాలూకు గ్లింప్స్‌ని శుక్రవారం రిలీజ్ చేస్తున్నట్టు సమాచారం. సినిమాలో మెగాస్టార్ శివశంకర్‌ప్రసాద్ పేరిట కనిపిస్తారని టాక్. శుక్రవారం ఉదయం 11 గంటల 25 నిమిషాలకి టైటిల్ గ్లింప్స్‌ని రివీల్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. సో మెగా ఫ్యాన్స్‌కి పండగే పండగ. ఈ సినిమాకి భీమ్స్ సంగీతం అందిస్తుంటే.. సాహు గారపాటి నిర్మిస్తున్నారు. వచ్చే సంక్రాంతికి సినిమా రిలీజ్ కానుంది.

# ఓటీటీకి విలేజ్ హారర్ కామెడీ



టాలీవుడ్ నుంచి రిలీజైన చిత్రాల్లో "కొత్తపల్లిలో ఒకప్పుడు" ఒకటి. క్లాసిక్ హిట్ చిత్రం కేరాఫ్ కంచరపాలెం నటి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహించిన ఇంట్రెస్టింగ్ విలేజ్ హారర్ కామెడి.. థియేటర్స్‌లో డీసెంట్ రెస్పాన్స్ అందుకుంది. నూతన నటీనటులు మనోజ్ చంద్ర, మోనికా జంటగా నటించిన చిత్రం నేటినుంచే ఓటిటిలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఆహాలో సినిమా రిలీజ్ అవుతుంటే.. ఆహా గోల్డ్ వినియోగదారులకి ఒకరోజు ముందే అందుబాటులోకి ఇచ్చారు. నేటినుంచి మిగతా వినియోగదారులకి సినిమా స్ట్రీమింగ్‌కి రానుంది. సో సినిమా చూడాలనుకునేవారు ఆహాలో ట్రై చేయొచ్చు.

# రజనీ, కమల్ కాంబో ప్రాజెక్టా!?


'కూలీ' తర్వాత లోకేశ్ కనగరాజ్ చేయాల్సిన సినిమాలు చాలానే ఉన్నాయి. తాను ఇదివరకు తీసిన 'ఖైదీ'కి కొనసాగింపుగా 'ఖైదీ-2', హిందీలో ఆమిరాఖాన్‌తోనూ ఓ సినిమా చేయాలనుకున్నారు. ఆ విషయాల్ని ఇదివరకు లోకేశ్ స్వయంగా ప్రకటించారు. 'కూలీ' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇంతలోనే లోకేశ్ తదుపరి చేయనున్న కొత్త సినిమాపై తమిళ చిత్ర పరిశ్రమలో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. ఆయన ఖరారు చేసిన రెండు సినిమాలకంటే ముందుగా మరోసారి రజనీకాంత్‌తోనే సినిమా చేయనున్నారని, ఈసారి ఆయనకు తోడుగా కమల్‌హాసన్ కూడా అందులో కథానాయకుడిగా నటిస్తారని ప్రచారం సాగుతోంది. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ సినిమాని తెరకెక్కించనున్నారని, రజనీ, కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్లుగానే సందడి చేయనున్నారని సమాచారం. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ- కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందుకు వచ్చినట్టవుతుంది. ఈ ఇద్దరూ పలు భాషల్లో 20కిపైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970 దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకునే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథ ఈ ఇద్దరినీ మళ్లీ కలుపుతోందని తమిళ సినీవర్గాలు అంటున్నాయి.

# ఇక క్వాలిటీపైనే దృష్టిపెడతా..



నటిగా తానేంటో నిరూపించుకున్న సమంత.. నిర్మాతగానూ సరికొత్త కథలను ప్రేక్షకులకు అందిస్తూ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా సామ్.. 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన విషయం తెలిసిందే.ఆమ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఎన్ని సినిమాలు చేశామనేది కాదు..ఎంత మంచిచిత్రాలు తీశామనేది ముఖ్యమన్నారు సమంత. పదిహేనేళ్లుగా ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటోన్న ఆమె.. ప్రస్తుతం సినిమాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పింది. "గతంతో పోలిస్తే ఇప్పుడు నాలో ఎంతో మార్పు వచ్చింది. గొప్ప పనులుచేసే స్థాయికి చేరుకున్నాను. ఫిట్నెస్, సినిమాలు రెండిటిపైనా దృష్టి పెట్టాను. మంచి సినిమాలు, సిరీస్‌లలో భాగమయ్యాను. అవన్నీ కేవలం ప్యాషన్ కోసమో,గుర్తింపు కోసమో చేసేవి కావు. అన్నీ నామనసుకు దగ్గరగా ఉన్న కథలే. తక్కువ ప్రాజెక్టులు చేయాలని నిర్ణయించుకున్నా. శారీరక,మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలనుకుంటున్నా. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయను. నా శరీరం చెప్పేది వినాలని తెలుసుకున్నా. అందుకే పనిని తగ్గించుకున్నా. కానీ, తక్కువ చేసినప్పటికీ ప్రేక్షకుల మనసుకు నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్ట సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది" అంటోంది.

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత.. ప్రశంసలతోపాటు విమర్శలనూ స్వీకరించగలగాలని అంటోంది."నేను సామాజిక మాధ్యమాల్లో సాధ్యమైనంత వరకు వాస్తవంగా ఉండటానికి ప్రయత్నిస్తాను. కామెంట్స్‌లో వచ్చే ప్రశంసలకు ఎలా ఆనంది స్తామో.. ట్రోలింగ్, నెగెటివ్ కామెంట్స్‌నూ అంతే హుందాగా స్వీకరించగలగాలి. మీరు దాన్ని కంట్రోల్ చేయగలగాలి కానీ, అది మీ జీవితాన్ని పూర్తిగా నియంత్రించకూడదు" అని వ్యాఖ్యానించింది.



# జైలర్-2 బోర్డులోకి సూర్య

సూపర్ స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ చిత్రం 'కూలీ' భారీ గ్రాసర్‌గా కొనసాగుతుంటే.. తరువాతి ప్రాజెక్టులుగా సాలిడ్ లైనప్‌తో రజనీ రెడీ అవుతున్నాడు. ఇందులో -దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న యాక్షన్ చిత్రం 'జైలర్ 2' ఒకటి. దీనిపైవున్న హైప్ నెక్స్ లెవెల్ అనాలి. సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుంటే.. నెక్స్ట్ షెడ్యూల్‌లో టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఎస్‌జె సూర్య జాయిన్ అవుతున్నట్టు తాజా టాక్. సూర్య ఈ ప్రాజెక్టులోనూ నెగెటివ్ రోల్‌లోనే కనిపిస్తాడట. ఇక ఈ చిత్రానికి అనిరుథ్ సంగీతం సమకూరుస్తుంటే.. నందమూరి బాలకృష్ణ ఈ సినిమాలో క్యామియో క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# టాప్ హీరోలతో దీపిక బిజీ

బాలీవుడ్ స్టార్ బ్యూటీ దీపికా పదుకొనే వెరీ బిజీ. వరుసబెట్టి సినిమాలు చేసేస్తోంది. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటించాల్సిన దీపిక.. బిజీ కారణంగానే ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ప్రస్తుతం ఆమె రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఇద్దరు స్టార్ హీరోల సినిమాలను ఒకే చేసి సర్‌ప్రైజ్ చేసింది. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్‌తో దీపికా నటిస్తున్న 'కింగ్' సినిమా ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైంది. 2026లో విడుదల కానున్న చిత్రం, పఠాన్ మరియు జవాన్ తర్వాత బాలీవుడ్‌లో ఈ జోడీ క్రేజీగా మారింది. దీంతోపాటు కింగ్ చిత్రం బాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటిగా మారడంతో ఈ సినిమాలో షారుక్ ఎలా ఉండబోతున్నాడా.. దీపికాతో ఆయన ఎలాంటి స్క్రీన్ ప్రెజెన్స్ ఇస్తాడా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక దీపికా -అట్లీ అల్లుతో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తోంది. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా ఇండియాలోనే క్రేజీ ప్రాజెక్టలలో ఒకటిగా చెప్పాలి. ఈ సినిమాలో బన్నీ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నాడని సమాచారం. అయితే దీపికా యోధురాలి లుక్‌లో కనిపించనుండగా, ఈ పాత్ర కోసం ప్రత్యేక శిక్షణ, భారీ కాస్ట్యూమ్స్ సిద్ధం చేస్తున్నారట మేకర్స్. రష్మిక మందన్న, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ వంటి స్టార్ క్యాస్ట్ ఈ సినిమాలో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ 2027లో విడుదల కానుంది. వరుసగా ఇద్దరు 1000 కోట్ల హీరోలతో పనిచేస్తున్న ఏకైక హీరోయిన్‌గా దీపికా తనదైన మార్క్ వేసుకుంది.



# ఘాటినుంచి 'దస్సోరా..' సాంగ్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ చిత్రాల్లో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్షన్‌లో స్టార్ బ్యూటీ అనుష్క నటిస్తున్న 'ఘాటి' ఒకటి. తాజాగా ఈ సినిమా నుండి రెండో సింగిల్ "దస్సోరా" విడుదలైంది. సాగర్ నాగవెల్లి స్వరపరిచిన పాట క్యాచీ ట్యూన్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ పాటలో అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు కెమిస్ట్రీ ప్రేక్షకులను అలరించనుంది. గంజాయి రవాణా చేస్తూ వారు పోలీసులకు చిక్కకుండా ఎలాంటి సాహసాలు చేస్తారనేది పాటలో చూపెడతారని అర్థమవుతోంది. సినిమా ఎంత థ్రిల్లింగ్‌గా ఉండబోతోందో ఈ పాటే చెబుతోంది. సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైంది పాన్ ఇండియా మూవీ ఘాటి. సినిమాలో చైతన్యరావు, జగపతిబాబు తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

